## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 4 సంచిక 15

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

11 ఏప్రిల్ 2019, 05 షహ్బాన్ 1440, హి.ఖ, 11 షహాదత్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ مَثَلَ عِيْسٰى عِنْدَ اللهِ كَمَثَلِ اٰدَمَ ؕ خَلَقَهٗ مِنْ تُرَابٍ ثُمَّ قَالَ لَهٗ كُنْ فَيَكُوْنُ ○

“ఏసు ఉదాహరణ అల్లాహ్ దృష్టిలో ఆదమ్ ఉదాహరణ వంటిదే. అతనిని అతడు ( అల్లాహ్) మట్టితో పుట్టించి అతనితో ఇట్లనెను. ‘‘నీవు జీవుడవు అగుము” అతడు జీవుడయ్యెను.”

**(ఆలే ఇమ్రాన్: 60)**

సూఫీలు ప్రగతి పథానికి రెండు మార్గాలను నిర్ధేశించారు. ఒకటి కృషి శీలత, రెండవది మమేకం. కృషి శీలత అనగా ప్రజలు స్వయముగా తమ విజ్ఞతతో ఆలోచించి దేవుడు మరియు అతని అవతార పురుషుల మార్గమును అవలంభించడం. ఇలా తెల్పబడినట్లు ఖుల్ ఇన్‌కున్‌తుం తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యూహ్‌బిబుకు ముల్లాహు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ప్రగతి పథానికి రెండు మార్గాలు:-

కృషిశీలత:-

సూఫీలు ప్రగతి పథానికి రెండు మార్గాలను నిర్ధేశించారు. ఒకటి కృషి శీలత, రెండవది మమేకం. కృషి శీలత అనగా ప్రజలు స్వయముగా తమ విజ్ఞతతో ఆలోచించి దేవుడు మరియు అతని అవతార పురుషుల మార్గమును అవలంభించడం. ఇలా తెల్పబడినట్లు ఖుల్ ఇన్‌కున్‌తుం తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యూహ్‌బిబుకు ముల్లాహు. (ఆలే ఇమ్రాన్: 32) అనగా ఒకవేళ మీరు దేవుని ప్రీతిపాత్రులకు అర్హులు కాదలచినచో రసూలే అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుము. ప్రపంచములో తమకు సాటిలేని విధముగా సమస్యలన్నింటి ఎదుర్కొన్న గొప్ప సందేశహరుడు, సంపూర్ణ మార్గదర్శకుడు హుజూర్(స). ఒక్కరోజు కూడ వారు (స) సుఖప్రదమైన జీవితంను అనుభవించలేదు. నేడు మన మార్గదర్శకుని ప్రతి ప్రవచనమును, ఆచరణను పూర్తి స్థాయిలో అనుసరించుటకు ప్రయత్నించు వారే నిజమైన అనుచరులు అనబడుదురు. అన్నింటిని అనుసరించు వారే నిజమైన అనుచరులు. సులువు మార్గాలను అనుసరించు వారిని, కఠిన మార్గాలను ఎంచు కొనువారిని అల్లాహ్ ఇష్టపడడు. పైగా అలాంటి వారు దైవాగ్రహానికి గురి అగుదురు. అల్లాహ్ తాలా రసూలే అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుమని ఆదేశించినందున, ఇక్కడ అనుచరుడు ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను అధ్యాయనం చేయవలెను. ఆ తరువాత అనుసరించుటకు ప్రయత్నించవలెను. దీనినే కృషిశీలత అందురు. ఈ మార్గములో అనేక కష్టాలు, సమస్యలు ఎదురవుతుంటాయి. వాటన్నింటిని ఎదుర్కొన్న తరువాతయే మానవుడు అనుచరుడు అనబడును.

మమేకం:-

మమేకుల స్థాయి కృషి శీలురల స్థాయిని మించి ఉంటుంది. అల్లాహ్ తాలా వారిని కేవలం కృషి శీలత స్థాయిలోనే వదిలివేయడు. వారిని పరీక్షించుటకు స్వయముగా ఆపదలకు గురిచేయును. ఆ తరువాత తన ఆకర్శన స్వభావంతో వారిని తనవైపు ఆకర్శించుకొనును. ప్రవక్తలందరు మమేకం అయినవారే. మానవ ఆత్మకు కష్టాలు ఎదురైనప్పుడు వాటి ద్వారా అది గుణపాఠంను, అనుభవంను నేర్చుకొని ఆత్మ అధికముగా ప్రకాశిస్తుంటుంది. ఏ విధముగానైతే గాజు మరియు అల్యూమినియం కు స్వయముగా తళతళలాడే లక్షణం ఉన్నప్పటికి తుది మెరుగులు దిద్దిన తరువాతయే అవి ప్రకాశిస్తుంటాయి. చివరికి తన ముఖమును చూసుకొను వారికి కూడ ముఖమును చూపుతుంటాయి. అదే విధముగా కృషికూడ మెరుగుల ఫలితాన్నిస్తుంది. మనస్సు కూడ ముఖము కనిపించు విధముగా ప్రకాశించవలెను. ముఖము కనిపించడం అనగా ఏమిటి?. మనస్సు తఖల్లఖూ బి అఖ్లాఖిల్లాహికి అనుగుణముగా ఉండవలెను. కృషిశీలుని మనస్సు అద్దం వంటింది. కష్టాలు దు:ఖాలు దానిని ఎంతగా మెరుగులు దిద్దుననగా చివరికి ప్రవక్తల గుణగణాలు వారిలో ఇమిడి పోతాయి. మనోవాంచనలను చంపుకొని, ఆత్మశుద్ధి గావించి, అన్ని రకాల చెడులను, మలినాలను దూరం చేసుకున్నప్పుడే ఈ స్థాయి లభిస్తుంది. ఇలాంటి పరిశుద్ధత ప్రతి విశ్వాసునికి కొంత్తైన అవసరం. ఏ విశ్వాసుడు కూడ అద్దము వలే ప్రకాశించు లక్షణమును అలవర్చుకొననిదే మోక్షమును పొందలేడు. కృషి శీలుడు స్వయముగా ప్రయత్నించును. తన పనులలో ఎదురయ్యే సమస్యలను తానే దూరం చేసుకొనును. కాని మమేకుడు ఆపదలకు గురి చేయబడును. దేవుడే స్వయముగా అతనిని శుద్ధిని చేయును. రకరకాల కష్టాలు, ఇబ్బందులకు గురి చేసి తుది మెరుగులు దిద్ది అద్దం వలె ప్రకాశించు స్థాయికి చేర్చును. వాస్తవానికి కృషిశీలుడి, మమేకుడి ఫలితము ఒకటే వెలువడును. కావున నిష్టాపరత రెండు భాగాలు. ఒకటి కృషిశీలత, రెండవది మమేకం.

గోప్యతపై విశ్వాసం:-

నేను ముందుగా తెల్పినట్లుగా నిష్టాపరత కొంతమేరకు నిగూఢత్వమును ఆశించును. అందుకే హుదన్‌లిల్ ముత్తఖీ నల్లజీన యూమినూన బిల్ ఘైబ్ (బఖ్రహ్: 3-4) అని తెలుపడం జరిగింది. ఇందులో ఒక నిగూఢత గలదు. వీక్షనకు భిన్నముగా గోప్యతను విశ్వసించుట ఒక నిగూఢతను ఆశించును. కావున నిష్టాపరునికి కొంత మేరకు నిగూఢత అవసరం. ఎందుకనగా అతడు సత్పుర్షుడైనచో గోప్యత అనేది అతనికి గోప్యముగా ఉండదు. అందుకు గల కారణం, సత్పుర్షుడిలో ఒక చెలిమ ప్రవహిస్తుంటుంది. అది అతనిలో నుండి ప్రవహిస్తూ దేవుని వరకు చేరుతుంది. ఫలితముగా అతడు దేవుడిని, దేవుని ప్రేమను తన కన్నులతో తిలకించును. మన్ కాన ఫి హాజిహిల్ ఆమ ఫహువ ఫిల్ ఆఖిరతి ఆమ (బనీ ఇస్రాయీల్ :73) కావున మానవుడు ఈ ప్రపంచములోనే పూర్తి స్థాయి దృశ్యశక్తిని పొందనిదే అతడే ఎన్నడు దేవుని రూపంను తిలకించలేడు. అందుకే నిష్టాపరుడు తన ఆధ్యాత్మిక దృశ్య ఆటంకులు తొలిగిపోవునటి కాటికను ఎల్లప్పుడు సిద్ధం చేసుకోవలెను. కావున నిష్టాపరుడు ఆదిలో అంధుడుగా ఉండునని దీని ద్వారా తెలియుచున్నది. రకరకాల ప్రయత్నాలు, పరిశుద్ధతల తరువాత అతడు దృశ్యశక్తిని పొందును. దృశ్యశక్తి పొందినచో అతడు సత్పుర్షుడగును. తరువాత గోప్యతపై విశ్వాసం అనే అంశమే అతనికి వర్తించదు. ఆపై నిగూఢత కూడ అంతరించును. ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ప్రపంచములోనే ఈ భౌతిక కన్నులతోనే స్వర్గనరకాలను చూపించడం జరిగింది. ఒక విశ్వాసుడికి ఏ అంశాలు గోప్యమయమై విశ్వాసభరితమై యుండునో అవన్నియు వారి (స)కి చూపించడం జరిగింది. నిష్టాపరుడు ఆరంభములో అంధుడిగా ఉండునని, నిగూఢతలో నిగూఢమై యుండునని, కాని సత్పుర్షుడు రక్షణ వలయంలోకి చేరునని, అతని ఆత్మ సంతృప్తికర ఆత్మగా మారునని ఈ సూక్తి తెల్పుచున్నది. నిష్టాపరుడు తనకు గాను గోప్యతపై విశ్వాసంను కల్గియుండును. అతడు అడ్డదిడ్డమైన దారులను అనుసరించును. అతనికి ఏమియు సరిగా తెలియదు. అన్ని అంశాలలో అతడు గోప్యతపరమైన విశ్వాసాన్ని కల్గి యుండవలెను. ఇదే అతని స్వచ్ఛత. ఈ స్వచ్ఛత మూలముగానే అతడు సఫలీకృతుడగునని అల్లాహ్ వాగ్దానం చేసియున్నాడు. ఉలాయక హుముల్ ముఫ్లిహూన్. (బఖరహ్: 6)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బద్రి అనుచరుల సంఘటనల ప్రస్తావనలు మరియు వారి జీవిత చరిత్రకు చెందిన విషయాలు కొనసాగుచున్నవి. నేడు కూడ నేను కొందరి అనుచరుల గురించి ప్రస్తావింతును. మొదటి అనుచరులు హజ్రత్ ఖౌలి బిన్ అబి ఖౌలి. హజ్రత్ ఖౌలి (రజి) బదర్, ఉహద్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్. వీరికి అబూ సబూఉ అనే మరొక పేరు గలదు. హజ్రత్ జక్వాన్ అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ జరీఖ్ శాఖకు చెందినవారు. వీరు మొదటి మరియు రెండవ అఖ్బాలో పాల్గొనిరి. వీరి గురించి తెలిసిన ముఖ్యమైన విషయమేమనగా వీరు మదీనా నుండి ప్రస్థానము చేసి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాకు చేరుకొనిరి. వీరిని అన్సారి ముహాజిర్ అనేవారు. ఎందుకనగా వీరు మక్కాలో కొన్ని సంవత్సరాలు నివసించారు. లేదా ప్రస్థానం చేసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళారని చెప్పుకోవచ్చును. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రబీఅ బిన్ అఖ్సమ్. వీరి ఉర్ఫ్ అబూ యజీద్. హజ్రత్ రబీఅ పొట్టిగా, సన్నటి శరీర దారుఢ్యం కలిగి యుండిరి. వీరు అసద్ బిన్ ఖుజామా తెగకు చెందినవారు. హజ్రత్ రబీఅ ముహాజిర్ అనుచరులలో పరిగణించబడేవారు. వీరు మదీనాకు ప్రస్థానము చేసిన తరువాత హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) గృహములో బస చేసిరి. బదర్ యుద్ధములో పాల్గొన్నప్పుడు వారి వయసు 30 సం॥లు. బదర్ యుద్ధముతో పాటు వారు ఉహద్ యుద్ధము, ఖందక్, హుదైబియా ఒప్పందము, ఖైబర్ యుద్ధములో వీరు పాల్గొనిరి. వారు ఖైబర్ యుద్ధములోనే అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖల్లాద్ బిన్ సువైద్ అన్సారి. హజ్రత్ ఖల్లాద్ (రజి) ఖజ్రజ్‌లోని బనూ హారిస్ శాఖకు చెందిన వారు. వీరి తల్లి గారి పేరు అమ్రా బిన్తే సఅద. వీరి కుమారులలో ఒకరైన సాయిబ్‌కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యపు అనుగ్రహము లభించింది. తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ (రజి) సాయిబ్ (రజి)ను యమన్‌కు న్యాసుడిగా నియమించిరి.

హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా ఇట్లు ఉల్లేఖించిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరు కాగా వారిట్లనిరి. ఓ ఔస్! అల్లాహ్ తఆలా కొరకు నిరాడంబరత, వినమ్రతను అవలంభించిన వ్యక్తి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచి వేయును. అహంకారానికి గురైన వ్యక్తిని అల్లాహ్ తఆలా అవమానపరచును.

అల్లాహ్ తఆలా ఈ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 మార్చి 2019 ( 01 అమాన్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

బద్రి అనుచరుల సంఘటనల ప్రస్తావనలు మరియు వారి జీవిత చరిత్రకు చెందిన విషయాలు కొనసాగుచున్నవి. నేడు కూడ నేను కొందరి అనుచరుల గురించి ప్రస్తావింతును. మొదటి అనుచరులు హజ్రత్ ఖౌలి బిన్ అబి ఖౌలి. హజ్రత్ ఖౌలి (రజి) బదర్, ఉహద్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. అబూ మఅషర్ మరియు ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా తెల్పిరి. హజ్రత్ ఖౌలి (రజి) బదర్ యుద్ధములో తన కుమారుడితో కలసి పాల్గొనిరి. కాని వారు తమ కుమారుని పేరును ప్రస్తావించలేదు. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ ఇట్లనిరి. (వీరందరు చరిత్రకారులు)హజ్రత్ ఖౌలి (రజి) తన సోదరుడు మాలిక్ బిన్ అబీ ఖౌలితో కలసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. మరొక కథనము ప్రకారం బదర్ యుద్ధములో హజ్రత్ ఖౌలి(రజి) తన ఇరువురు సోదరులు హజ్రత్ హిలాల్ బిన్ అబి ఖౌలి (రజి) మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబి ఖౌలి (రజి) లతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఖౌలి(రజి) హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 299, ఖౌలి బిన్ అబి ఖౌలి (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్తావించబడనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ రాఫిఅ బిన్ అల్‌ముఅల్లా. హజ్రత్ రాఎఫీ బిన్ అల్‌ముఅల్లా ఖజ్రజ్ తెగలోని బనూ హబీబ్ శాఖకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు ఇదామ్ బిన్తే ఔఫ్ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ రాఫిఅ (రజి) మరియు హజ్రత్ సఫ్వాన్ బిన్ బైజా(రజి) మధ్య సోదర బంధమును ఏర్పాటు చేసిరి. ఈ అనుచరులిద్దరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. కొన్ని కథనముల ప్రకారము వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. ఒక కథనము ప్రకారం సఫ్వాన్ బిన్ బైజా (రజి) బదర్ యుద్ధంలో అమరులు కాలేదు. ముసా బిన్ ఉక్బా ఉల్లేఖనము ప్రకారం హజ్రత్ రాఫిఅ (రజి) మరియు వారి సోదరుడు హిలాల్ బిన్ ముఅల్లాహ్ (రజి) ఇరువురు కలసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ రాఫిఅ (రజి)ను అక్రమ బిన్ అబూ జహల్ బదర్ యుద్ధములో అమరున్ని చేసెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 450, రాఫిఅ బిన్ అల్ ముఅల్లాహ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). (అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 484-485, రాఫిఅ బిన్ అల్ ముఅల్లాహ్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992).

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జుష్షిమాలైన్ హుమైర్ బిన్ అబ్దె అమర్ (రజి). వీరి అసలు పేరు ఉమైర్ కాగా ఉర్ఫ్ అబూ ముహమ్మద్. ముందుగా తెల్పబడినట్లు వీరికి అబూ ముహమ్మద్ అనే పేరు కూడ గలదు. ఇబ్నే హష్షామ్ ఇట్లు తెల్పిరి. వీరిని జుష్షిమాలైన్ అని పిలుచేవారు కాని ఇది వారి పేరు మాత్రం కాదు. వారికి ఈ బిరుధు లభించిది. ఎందుకనగా వారు (రజి) ఎడమ చేతితో ఎక్కువ పనులు చేసేవారు. మరొ కథనములో ఇలా గలదు. వారు తమ రెండు చేతులతో సమానముగా పనులు చేసేవారు. ఒకే విధముగా వాటితో పనులు చేసేవారు. అందుకే వారి(రజి)ని జుల్ యదైన్ అని కూడ అంటూ ఉంటారు. వీరు (రజి) బనూ ఖుజుఆ తెగకు చెందినవారు. పైగా బనూ జుహైర తెగకు మిత్రపక్షం వారు. హజ్రత్ ఉమైర్ మక్కా నుండి ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఖైసమా వద్ద నివాసముండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని యజీద్ బిన్ హారిస్‌నకు సోదరులుగా చేసిరి. ఈ అనుచరులిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. వీరి(రజి)ని ఉసామా జుషమి అమరుడిని చేసెను. అమరులైనప్పుడు వీరి వయసు 30 సంవత్సరములకు పైబడి యుండెను. అత్తబుకాతుల్ కుబ్రాలో వీరి(రజి) హతమార్చిన వ్యక్తి పేరు అబూ ఉసామ జుషమి అని పేర్కొనడం జరిగింది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 124-125, జుల్ యదైన్ వ యుఖాలు జుష్షిమాలైన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).(సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 327, బాబ్ మిన్ హాజర్ బదర్ మిన్ బని జుహరత్ వ అల్ఫాయిమ్ ప్రచురణ దారుల్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009). (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 217, జ్జుషిమాలైన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రాఫిఅ బిన్ యజీద్. మరొక కథనములో వీరి పేరు రాఫిఅ బిన్ జైద్ అని కూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ రాఫిఅ బిన్ యజీద్ అన్సార్‌లోని ఔస్ తెగకు చెందిన బనూ జహూర్ బిన్ అబ్దిల్ అష్‌హల్ శాఖకు చెందినవారు. హజ్రత్ రాఫిఅ తల్లి అఖ్రబ్ బిన్తె మఆజ్ ప్రఖ్యాత అనుచరులు హజ్రత్ సాద్ బిన్ మఆజ్ సోదరి. హజ్రత్ రాఫిఅకు ఇద్దరు కుమారులుండిరి. ఒకరు ఉసైద్ మరొకరు ఆబ్దుర్రహ్మాన్. ఆ ఇద్దరు పిల్లల తల్లి పేరు అక్రబ్ బిన్తే సలామా. హజ్రత్ రాఫిఅ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

ఒక కథనము ప్రకారం వీరు బదర్ యుద్ధము రోజున సయీద్ బిన్ జైద్ (రజి) ఒంటేపై ప్రయాణించిరి. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 337, రాఫిఅ బిన్‌యజీద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990), (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 235, రాఫిఅ బిన్ జైద్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్. వీరికి అబూ సబూఉ అనే మరోక పేరు గలదు. హజ్రత్ జక్వాన్ అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ జరీఖ్ శాఖకు చెందినవారు. వీరు మొదటి మరియు రెండవ అఖ్బాలో పాల్గొనిరి. వీరి గురించి తెలిసిన ముఖ్యమైన విషయమేమనగా వీరు మదీనా నుండి ప్రస్థానము చేసి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాకు చేరుకొనిరి. వీరిని అన్సారి ముహాజిర్ అనేవారు. ఎందుకనగా వీరు మక్కాలో కొన్ని సంవత్సరాలు నివసించారు. లేదా ప్రస్థానం చేసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళారని చెప్పుకోవచ్చును. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. వీరిని అబూ హకమ్ బిన్ అఖ్నస్ అమరుడిని చేసెను. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 210, జక్వాన్ బిన్ అబ్దు ఖైస్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

అల్లామా ఇబ్నే సఅద్ తబుకాతే కుబ్రాలో ఈ విధముగా పేర్కొన్నారు. మదీనాకు ముసల్మానులు ప్రస్థానము చేయుచున్నప్పుడు ఖురైష్‌లు పట్టరాని ఆవేశంనకు గురి అగుచుండిరి. ప్రస్థానము చేసి మదీనాకు వెళ్ళినటువంటి యువకులపై చాలా కోపంను పెంచుకోనిరి. రెండవ అక్బా సమయంలో అన్సార్‌లకు చెందిన ఒక బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపై బైఅత్ చేసినది. ఆ తరువాత వారు మదీనా వెళ్ళిపోయారు. ప్రారంభ ప్రస్థానం చేయవారు ఖూబా చేరుకోగానే కొందరు అన్సార్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం మక్కా వెళ్ళిరి. ఆ తరువాత వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలసి మదీనాకు చేరుకొనిరి. అందుకోసమే వారు ప్రస్థానం చేసిన అన్సార్‌లు అని పిలువబడిరి. ఆ అనుచరులలో హజ్రత్ జక్వాన్ బిన్ అబ్ద్ ఖైస్, హజ్రత్ ఉక్బా బిన్ వహబ్ (రజి), హజ్రత్ అబ్బాస్ బిన్ ఉబాద (రజి), హజ్రత్ జియాద్ బిన్ లబీద్ (రజి) పాల్గొనిరి. ఆ తరువాత ముసల్మానులందరు మదీనాకు చేరుకున్నారు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ అలీ (రజి), ఇతర సమస్యలలో చిక్కుకున్నవారు, ఖైదీలు, అనారోగ్యులు, వృద్ధులు, బలహీనులు మొ॥వారు మాత్రమే మక్కాలో మిగిలి యుండిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి1, పుట 175, జికర్ ఇజన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లిల్ ముస్లిమీన్ ఫిల్ హిజ్రత్ ఇలల్ మదీనతి, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సుహైల్ బిన్ అబీ సాలిహ్ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ కొరకు బయలు దేరినప్పుడు ఒక ప్రాంతమును చూపుచు ఇటు ఎవరు వెళుతారు? అని అనుచరులను అడిగిరి. బనీ జురైఖ్‌కు చెందిన ఒక అనుచరుడు హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ అబూ సబుఇ నిలబడి ఓ దైవ ప్రవక్తా! నేను వెళతానని చెప్పెను. నువ్వెవరు? అని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. నేను జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ అని హజ్రత్ జక్వాన్ సమాధానమిచ్చిరి. కూర్చోవలెనని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ విషయమును వారు మూడు సార్లు చెప్పిరి. అనంతరం వారిట్లనిరి. ఫలానా ఫలానా ప్రాంతమునకు వెళ్ళుము. ఓ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నిశ్చయముగా నేనే వెళతానని హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ వేడుకొనిరి. రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. రేపు స్వర్గములో పచ్చదనపు తోటలో నడుచుచున్న వ్యక్తిని చూడదలచిన వారు ఇతన్ని చూడవచ్చును. అనంతరం హజ్రత్ జక్వాన్ తమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలుకుటకు ఇంటికి వెళ్ళిపోయిరి. మీరు మమ్ములను వీడి వెళ్ళిపోవుచున్నారా? అని వారి భార్య, పిల్లలు వారిని అడుగగా వారి నుండి తమను తాము విడిపించుకొని కొంచెం దూరం ముందుకు వెళ్ళి వారి వైపు తిరిగి చూచుచు ఇట్లనిరి. ఇక ప్రళయ దినమున భేటి కాగలము. అనంతరం ఉహద్ యుద్ధములోనే వారు అమరులైరి. (ముఅరుఫతు స్సహాబ లి అబి న ఈమ్, సంపుటి 2, పుట 248, జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ బిన్ ఖాలిద్, హదీస్ 2621, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

ఉహద్ రోజున రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఇలా అడిగి తెలుసుకొనిరి. ఎవరికైన జక్వాన్ బిన్ అబ్దె ఖైస్‌ను గూర్చి తెలుసునా?. అందుకు హజ్రత్ అలీ (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. ఓ రసూలుల్లాహ్! గుర్రముపై స్వారి చేయు ఒక వ్యక్తి జక్వాన్‌ను వెంబడించుచుండగా నేను చూశాను. అతడు జక్వాన్ సమీపంనకు చేరుకొని ఒకవేళ ఈ రోజు నీవు సజీవంగా ఉన్నచో నేను ప్రాణాలతో ఉండలేనని అరుస్తూ కాలినడకన ఉన్నటువంటి జక్వాన్ (రజి)పై దాడి చేసి వారిని అమరుడిని చేసెను. అతడు జక్వాన్ (రజి)పై దాడి చేయుచూ నేను ఇబ్నే ఇల్లాజ్‌ను ఒక్కసారి నన్ను చూడుమని తన ముఖమును కూడ జక్వాన్ (రజి)కు చూపించెను. మరల హజ్రత్ అలీ(రజి) ఇట్లు తెల్పిరి. వెంటనే నేను నా ఖడ్గముతో అతని తొడపై దాడిచేసి అతని తొడను రెండుగా చేసితిని. ఆ తరువాత అతనిని గుర్రముపై నుండి క్రిందికి లాగి అతనిని హతమార్చినాను. హజ్రత్ అలీ(రజి) మరల ఇట్లు తెల్పిరి. అతడు అబుల్ హఖమ్ బిన్ అఖ్నస్. (కితాబుల్ ముఘాజి, లిల్ వఖ్దిసంపుటి 1, పుట 245, బాబ్ ఘజ్వా ఉహద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013).

మరల ప్రస్తావించబడనున్న మరో అనుచరులు హజ్రత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ అన్సారి. అబూ అబ్దుల్లాహ్ మరియు అబూ సాలిహ్ అను పేర్లతో కూడ వీరు పిలువబడేవారు. హజ్రత్ ఖవ్వాద్ (రజి) బనూ సఅలబ తెగకు చెందినవారు. హజ్రత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ సోదరులు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధము సందర్భమున రెండు పర్వతముల మధ్య గల సందులో నియమించిన 50 మంది విల్లుకారులలో వీరు ఒకరు . అనగా వీరి సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్. హజ్రత్ ఖవ్వాద్ మధ్య ఎత్తులో వుండిరి. వీరు హిజ్రి 40వ సం॥లో 74 సం॥ల వయసులో మృతి చెందిరి. మరొక కథనములో వారు మృతి చెందిన నాటికి 94 సంవత్సరాల వయస్సును కల్గి యుండిరని పేర్కొనబడెను. వీరు (రజి) గోరింటాకు మరియు సుర్మాతో చేసిన ఔషదమును ఉపయోగించేవారు. హజ్రత్ ఖవ్వాద్ (రజి) కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధము కొరకు బయలు దేరిరి. కాని మార్గమధ్యలో ఒక రాయి కోణ తగిలి గాయపడిరి. కనుక రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తిరిగి మదీనాకు పంపించిరి. యుద్ధము తర్వాత వారికి రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో వచ్చిన సామాగ్రిలో భాగము, సంపదను పంచి ఇచ్చిరి. అనగా వారు బదర్ యుద్ధములో పాల్గొన్న వారితో సమానంగా పరిగణించబడిరి. వారు ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

హజ్రత్ ఖవ్వాద్ ఇట్లనిరి. మేము ఒకసారి మర్రా జహ్‌రాన్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బస చేసితిమి. నేను గుడారములో నుండి బయటికి రాగా కొందరు మహిళలు సంభాషించు కొనుచుండగా చూశాను. వారి మాటలు నాలో ఆసక్తిని రేకెత్తించు చుండెను. కావున నేను గుడారములోకి వచ్చి ఒక పొడుగాటి చొక్కాను ధరించి వారితోపాటు కూర్చున్నాను. మహిళల సంభాషణలను వినుటకు వారు నన్ను గుర్తు పట్టకుండా ఉండుటకు దాచుకున్నాను. అంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గుడారములో నుండి బయటికి వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి నేను బయపడినాను. పైగా నా ఒంటే తప్పించుకొని పారిపోయినది. కావున దానిని వెదుకుచున్నాను అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విన్నవించుకొనుటకు వెంటనే లేచి నిలబడినాను, ఆపై విన్నవించుకున్నాను. హుజూర్ (స) నడుచుచుండిరి. ముందు వైపునకు వెళ్ళుచుండిరి. నేను కూడ వారి వెనుకాల నడుస్తూ వారిని అనుసరించు చుంటిని. హుజూర్ (స) కప్పుకున్నటు వంటి తమ దుప్పటిని నాకు పట్టుకొనుటకు ఇచ్చిరి. ఆ తరువాత వారు పొదలలోకి వెళ్ళిరి. కాలకృత్యాలు తీసుకున్న తరువాత వజూ చేసుకొని తిరిగి వచ్చిరి. వారి (స) గడ్డము నుండి నీటి చుక్కలు వారి చాతిపై పడుచుండెను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సరదగా నాతో ఇట్లనిరి. ఓ అబూ అబ్దుల్లాహ్! ఆ ఒంటె ఎక్కడికి వెళ్ళింది?. వాస్తవానికి ఒంటె తప్పిపోలేదు. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం మహిళల సంభాషణలు వినడానికే వచ్చానని కూడ గ్రహించిరి. ఇది మంచి అలవాటు కాదు. మొత్తానికి మరల వారు ఇట్లనిరి. ఆ తరువాత మేము అక్కడ నుండి బయలుదేరాము. ఆ తరువాత హుజూర్ (స) ఎప్పుడు నాకు ఎదురైనను ముందుగా నాకు సలాంలు తెల్పేవారు, ఆ తరువాత ఓ అబూ అబ్దుల్లాహ్! ఆ ఒంటె విషయం ఏమైంది? అని అడుగేవారు. ఇలా హుజూర్ (స) ఆ విషయంపై పదే పదే నన్ను ఆట పట్టించుటకు అడుగడం ప్రారంభించగా, నేను మదీనాలో దాచుకోవడం ప్రారంభించాను. అలా మస్జిద్ మరియు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాల నుండి దూరముండడం మొదలు పెట్టాను. ఇలా కొంత కాలం అయినా తరువాత ఒకరోజు నేను మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ కొరకు నిలబడగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గదిలో నుండి బయటికి వచ్చి రెండు రకాతులు నమాజ్ సల్పిరి. హుజూర్ (స) తమ గదిలోకి వెళ్ళాలి, నన్ను ఏమి అనకూడదనే ఉద్దేశంతో నేను చాలా సమయం వరకు నమాజ్ సల్పుతూనే ఉన్నాను. నా స్థితిని గమనించిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ అబ్దుల్లాహ్! నీవు ఎంత సేపు నమాజ్ సల్పిన కూడ నేను ఇక్కడే వేచి ఉంటాను అని నన్ను ఉద్దేశించి అనిరి. అందుకు నేను నా మనస్సులో దేవుని ప్రమాణం! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో క్షమాపణలు కోరుకొని నా మనస్సులో ఉన్నది తెల్పుదునని నిశ్చయించుకొంటిని. ఈ క్రమంలోనే నేను నమాజ్ పూర్తి చేయగా హుజూర్ (స) నాతో అబూ అబ్దుల్లాహ్! నీకు శుభములు కలుగు గాకా! ఆ పారిపోయిన ఒంటె విషయం ఏమైంది? అని అడిగిరి.

అందుకు నేను హుజూర్ (స) తో మిమ్ము సత్యంతో పంపిన దైవం ప్రమాణం! నేను ఇస్లాంను స్వీకరించిన నాటి నుండి ఆ ఒంటే పారిపోలేదు అని సమాధానమిచ్చాను. అందుకు హుజూర్ (స) అల్లాహ్ నిన్ను కరుణించుగాకా! అని మూడు సార్లు దీవించిరి. ఆ తరువాత హుజూర్ (స) ఎన్నడు నన్ను ఆ ఒంటెను గూర్చి మరల ప్రశ్నించలేదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 362–364, అబ్దుల్లాహ్ బిన్ జుబైర్, ఖవాద్ బిన్ జుబైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 190, ఖవాత్ బిన్ జుబైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) ఒకవిధముగా ఆ విషయమును నా వద్ద దాచకూడదని, మరోవైపు ఇలా అనసవరముగా ప్రజలు సంభాషించుకునే చోట కూర్చోని వారి సంభాషణలు వినడం తప్పుడు పద్ధతి అని తెలియజేయడం జరిగింది.

హ్రజత్ ఖవ్వాత్ (రజి) మరల ఇట్లు తెల్పిరి. నేనొకసారి అనారోగ్యానికి గురి కాగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పరామర్శించిరి. నాకు స్వస్థత లభించిన తర్వాత ఓ ఖవ్వాద్! నీకు ఆరోగ్యము లభించినది. నీవు అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానమును పూర్తి చేయుము అని సూచించిరి. అందుకు నేను అల్లాహ్ తఆలాతో ఎలాంటి వాగ్దానము చేయలేదని వారి(స)కి తెలిపితిని. వారిట్లనిరి. ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైనప్పుడు అల్లాహ్ తఆలాతో తప్పక ఒక ఒప్పందము లేదా సంకల్పము చేయును. అనగా ఓ అల్లాహ్! నీవు నాకు ఆరోగ్యము ప్రసాదించినచో నేను ఫలానా ఫలానా పనులు చేయుదను. కావున అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానమును పూర్తి చేయుము. అనగా నీవు భావించిన విషయమును పూర్తి చేయుము. (ముస్తదురుక్ అలా సహియయిన్, సంపుటి 3, పుట 467, కితాబ్ మఅరుఫతుస్సహాబ బాబ్ జికర్ మనాకిబ్ ఖవాత్ బిన్ జుబైర్ అన్సారి, హదీస్ 5750, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనమందరము ఈ విషయమును గమనించవలసిన అవసరమున్నది.

ఖందక్ యుద్ధము సందర్భమున ఆఁహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజ తిరుగుబాటును గురించి సమాచారము లభించగానే వారి వైపు ఒక బృందమును పంపిరి. ఈ విషయమును గూర్చి సీరత్ ఖాతమున్న బియ్యీన్‌లో హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఈ విధముగా పేర్కొన్నారు. “ ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బనూ ఖురైజ్ యొక్క ఈ భయంకర తిరుగుబాటును గూర్చి తెలియగానే ముఖ్యందుగా హ్రజత్ జుబైర్ బిన్ అల్ అవాన్ (రజి)ను రహస్యముగా అక్కడి పరిస్థితులను గూర్చి తెలుసుకొనుటకు రెండు మూడుసార్లు పంపిరి. ఆ తరువాత ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన నాయకులు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి), సఅద్ బిన్ మఅజ్ (రజి)ను మరి కొందరు ప్రభావంతులైన అనుచరులను ఒక బృందంగా బనూ ఖురైజ వైపునకు పంపినారు. అంతేగాకా వారికి ఒకవేళ అక్కడి పరిస్థితులు భయంకరముగా ఉన్నచో అట్టి స్థితిని అందరి ముందు తెలుపకుండా ప్రక్కకు పిలుచుకొని తెలుపగలరని కూడ ఉపదేశించడం జరిగింది. ఈ బృంద సభ్యులు బనూ ఖురైజ్ స్థావరాలకు చేరుకొని, వారి నాయకుడైన కఅబ్ బిన్ అసద్‌తో చర్చించటకు ప్రయత్నించిరి. కాని ఆ దురదృష్టవంతుడు వారితో ఎంతో గర్వముతో కలిసెను. మరియు సఅదైన్ వైపుల నుండి అనగా సఅద్ బిన్ మఅజ్ (రజి) మరియు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ల నుండి గతంలో జరిగిన ఒప్పందమును గూర్చి ప్రస్తావించుచుండగా అతడు అతని ప్రజలు ఆగ్రహమునకు లోనై, “ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు మా మధ్యలో ఎలాంటి ఒప్పందము లేదని” తిరస్కరించిరి. ఈ పదాలు విన్నతరువాత అనుచరుల బృందం అక్కడి నుండి లేచి తిరిగి వచ్చినది. హ్రజత్ సఅద్ బిన్ మఅజ్ (రజి) మరియు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇరువురు ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని హుజూర్ (స) సూచించిన మేరకు జరిగిన ఘటణను పూర్తిగా వివరించిరి. ” (సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 584–585, హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం. ఏ )

ఆ బృందములో హ్రజత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ కూడ యుండిరి. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 456, బాబ్ ఘజ్వా ఖందక్, ఫి సనత్ ఖమస, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ 2009)

మరో కథనములో ఇట్లు గలదు. హ్రజత్ ఖవ్వాద్‌ను రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అశ్వముపై బనూ ఖురైజ వైపు పంపిరి. ఆ అశ్వము పేరు జనాహ్. (ముస్తద్రికుల్ అలా సహిహైన్ సంపుటి 3, పుట 466, కితాబ్ మఅరుఫతు స్సహాబ, బాబ్ జికర్ మనాకిబ్, ఖవాత్ బిన్ జుబైరిల్ అన్సారి, హదీస్ 5747, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హ్రజత్ ఖవాత్ (రజి) మరల ఇలా తెల్పిరి. ఒకసారి మేము హ్రజత్ ఉమర్ (రజి) తె కలసి హజ్ యాత్రకు వెళ్ళాము. ఈ బృందములో మాతో పాటు హ్రజత్ ఉబాదా బిన్ జర్రాహ్ (రజి) మరియు హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్(రజి) కూడ ఉన్నారు. జిర్రార్ కవితలు వినిపించాలని ప్రజలు కోరిరి. (జిర్రార్ బిన్ ఖత్తాబ్, వీరు మక్కా విజయం నాటు ఇస్లాంను స్వీకరించిరి. ) అందుకు హ్రజత్ ఉమర్ (రజి) అబూ అబ్దుల్లాహ్‌ను అనగా ఖవ్వాత్ ను తన కవితలను వినండి అని సమాధానమిచ్చిరి. ప్రజలు వారి కవితలు వినసాగిరి. అలా వింటూనే తెల్లవారింది. అప్పుడు హ్రజత్ ఉమర్ (రజి) ఇక తెల్లవారింది, ఈ కవిత్వంను వినడం ఆపండి అని ఆదేశించిరి. ( అల్ అసాబసంపుటి 2, పుట 292, ఖవాత్ బిన్ జుబైర్ (రజి)ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995). (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 6, పుట 10 జర్రార్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ రబీఅ బిన్ అఖ్సమ్. వీరి ఉర్ఫ్ అబూ యజీద్. హ్రజత్ రబీఅ పొట్టిగా, సన్నటి శరీర దారుఢ్యం కలిగి యుండిరి. వీరు అసద్ బిన్ ఖుజామా తెగకు చెందినవారు. హ్రజత్ రబీఅ ముహాజిర్ అనుచరులలో పరిగణించబడేవారు. వీరు మదీనాకు ప్రస్థానము చేసిన తరువాత హ్రజత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) గృహములో బస చేసిరి. బదర్ యుద్ధములో పాల్గొన్నప్పుడు వారి వయసు 30 సం॥లు. బదర్ యుద్ధముతో పాటు వారు ఉహద్ యుద్ధము, ఖందక్, హుదైబియా ఒప్పందము, ఖైబర్ యుద్ధములో వీరు పాల్గొనిరి. వారు ఖైబర్ యుద్ధములోనే అమరులైరి. వీరిని హారిస అనే ఒక యూదుడు నతాత అనే ప్రాంతములో హతమార్చెను. నతాత అనే ప్రాంతము ఖైబర్ కోటలలోని ఒక కోట ప్రాంతము పేరు. వారు 37 సం॥ల వయసులోనే అమరులైనారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 257, రబీఅ బిన్ అఖ్సమ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003), ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 66, 70, అబ్దుల్లాహ్ బిన్ హజష్ (రజి), రబీఅ బిన్ అఖ్సమ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ రఫా బిన్ అమరుల్ జహ్నా. వీరి పేరు అమ్రూ బిన్ వదీయ అని కూడ పేర్కొనడం జరిగింది. హ్రజత్ రఫా బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వీరు అన్సార్ తెగలోని బనూ నజ్జార్‌నకు ప్రతిపక్షముగా యుండిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 287, రిఫాఅత్ బిన్ అమ్రుల్ జహీం (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ జైద్ బిన్ వదీఅ. హ్రజత్ జైద్ అన్సార్‌లోని ఖ్రజజ్ తెగకు చెందినవారు. వీరు బైఅతె అఖ్బా, బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములోనే వారు అమరులైరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 377, జైద్ బిన్ వదీఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హ్రజత్ జైద్ (రజి) తల్లి గారు పేరు ఉమ్మే జైద్ బిన్తే హారిస్. వీరి భార్య పేరు జైనబ్ బిన్తే సుహైల్. వీరి ద్వారా జైద్ (రజి)కు సఅద్ బిన్ జైద్, ఉమామ మరియు ఉమ్మే కుల్సూమ్ అనే సంతానం కలిగినది. వీరి కుమారుడు సఅద్ హ్రజత్ ఉమర్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో ఇరాక్‌కు వలస వచ్చి, అఖర్ మరియు ఖూఫ్ ప్రాంతాలలో నివాసముండిరి. అఖర్ మరియు ఖూఫ్ అనే ప్రాంతాలు ఇరాక్ రాజదాని బాగ్దాద్‌కు సమీపంలోని నగరాల పేర్లు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 410, జైద్ బిన్ వదీఅ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ముఅజముల్ బలదాన్ సంపుటి 4, పుట 155, పదము అఖర్ ఖూఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

మరో అనుచరుని పేరు హ్రజత్ రబీఅ బిన్ రాఫిఅ అన్సారి. వీరి తాతా గారి పేరులో భిన్నాభిప్రాయాలు గలవు. ఒక కథనము ప్రకారం వారి తాతాగారి పేరు హారిస అని పేర్కొనడం జరిగింది. మరొక కథనము ప్రకారం జైద్ అని పేర్కొనడం జరిగింది. హ్రజత్ రబీఅ బిన్ రాఫిఅ అన్సారి బనూ అజ్‌లాన్ తెగకు చెందినవారు. వారు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 356–357, రబీఅ బిన్ రాఫిఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 252, రాబిఅ బిన్ రాఫిఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ జైద్ బిన్ ముజయ్యాన్. వీరి తండ్రి పేరు ముజయ్యాన్ బిన్ ఖైస్. హ్రజత్ జైద్ పేరును యజీద్ బిన్ ముజయ్యాన్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు ఖ్రజజ్ తెగకు చెందినవారు. హ్రజత్ జైద్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. మదీనా ప్రస్థానము సమయమున ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ జైద్, హ్రజత్ ముసత్తహ్ బిన్ అసాస మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. వీరికి అమ్రూ అనే ఒక కుమారుడు, రమ్లా అనే ఒక కుమార్తే గలదు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 375, జైద్ బినుల్ ముజయ్యాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 407, యజీద్ బిన్ ముజయ్యాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ ఇయాజ్ బిన్ జుహైర్. వీరికి అబూ సఅద్ అనే మరో నామము గలదు. హ్రజత్ ఇయాజ్ తల్లిగారి పేరు సల్మా బిన్తే ఆమిర్, వీరు ఫుఅర్ తెగకు చెందినవారు. వీరు ఎబిసీనియా వైపు రెండవ సారి ప్రస్థానము చేసిన వారిలో పాల్గొనిరి. అక్కడి నుండి తిరిగి వచ్చిన

తర్వాత మదీనా వలసపోయిరి. హ॥జ్రత్ కుల్సూమ్ బిన్ అల్‌హదమ్ వద్ద నివాసముండిరి. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు అన్ని యుద్ధములలో పాల్గొనిరి. హ॥జ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 30వ సం॥లో వీరు మదీనాలో మృతి చెందిరి. మరో కథనములో వారు సిరియాలో మృతి చెందినట్లు గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 318-319, ఇయాజ్ బిన్ జుహైర్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 311, ఇయాజ్ బిన్ జుహైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ॥జ్రత్ రిఫాఅ బిన్ అమ్రూ అన్సారి. వీరికి అబూ వీద్ అనే మరో నామము గలదు. హ॥జ్రత్ రిపాఅ బనూ ఔఫ్ బిన్ ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు ఉమ్మే రిఫాఅ. వీరు 70 మంది అనుచరులతో కలిసి బైఅతె అఖ్బ సానియాలో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్‌లో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 410-411, రిఫాఅ బిన్ అమ్రూప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హ॥జ్రత్ జియాద్ బిన్ అమ్రూ. హ॥జ్రత్ జియాద్‌ను అబ్నే బషర్ అని కూడ పిలుచుకునేవారు. వీరు అన్సార్‌నకు ప్రతిపక్షముగా యుండిరి. హ॥జ్రత్ జియాద్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరి సోదరుడు హ॥జ్రత్ జమ్రా కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బనూ సాయిదహ్ బిన్ కాబ్ తెగకు చెందినవారు. మరో కథనము ప్రకారము వీరు బనూ సఅద బిన్ కఅబ్ బిన్ ఖజ్‌రజ్ యొక్క స్వతంత్రపు బానిస అని కూడ పేర్కొనడం జరిగింది. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 338, జియాద్ బిన్ అమ్రూ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)(అల్ అసాబ సంపుటి 2, పుట 483, జియాద్ బిన్ అమ్రూ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ॥జ్రత్ సాలిమ్ బిన్ ఉమైర్ బిన్ సాబిత్. వీరు అన్సార్‌లోని బనూ అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు. వీరు బైఅత్ అక్బాలో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 387, సాలమ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

తబూక్ యుద్ధములో పాల్గొనాలని భావించి, ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ప్రయాణించుటకు ఏలాంటి వాహనం లేదని రోదించిన ఆ ఏడుగురు నిరుపేద అనుచరులలో వీరొకరు. ఈ ఏడుగురు అనుచరులు ఆం॥ హ॥జ్రత్‌సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్దంనకు బయలు దేరుటకు సిద్దముగా ఉన్న సమయంలో ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని యుద్ధములో పాల్గొనుటకై ప్రయాణించుటకు మాకు కూడ వాహనాల ఏర్పాట్లు చేయమని విన్నవించుకోగా, మిమ్ములను తీసుకవెళ్ళుటకు నా వద్ద ఎలాంటి వాహనాలు లేవని వారికి తెల్పిరి. అందుకని ఖర్చు చేయుటకు తమ ఏమియు లేదని వారు కన్నీరు కార్చుతూ వారు తిరిగి ఇంటికి వెళ్ళిపోయిరి. ఇబ్నే అబ్బాస్ ఈ విధముగా ఉల్లేఖించిరి. సూక్తి

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَاۤ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَاۤ اَجِدُ مَاۤ اَحْمِلُكُمْ عَلَيْهِ ۖ
تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا يُنْفِقُوْنَ۔

(అత్తౌబహ్:92) అనగా యుద్ధములో పాల్గొనుటకు ఏదేని వాహనముపై ఎక్కించుకొమ్మని నిన్ను అడుగుచు నీ వద్దకు వచ్చు వారిది కూడ తప్పులేదు. సమాధానముగా వారితో నీవు ఇట్లందువు. మమ్ములను ఎక్కించుకొనుటకు నా వద్ద ఏమియును లేదు. ఇది విని అల్లాహ్ మార్గములో ఖర్చు చేయుటకు వారి వద్ద ఏమియును లేదని వారు శోకించుచు, వారి కనుల వెంట కన్నీరు కారు చుండగా, వారు తిరిగి పోవుదురు.

మరల ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా తెల్పిరి. ఈ సూక్తిలో ప్రస్తావించబడిన వారిలో సాలిమ్ బిన్ ఉమైర్, సాలబ బిన్ జైద్ కూడ యుండిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 366, సాలిమ్ బిన్ ఉమైర్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 387, సాలిమ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَاۤ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَاۤ اَجِدُ مَاۤ اَحْمِلُكُمْ عَلَيْهِ ۖ
تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا يُنْفِقُوْنَ۔

పై సూక్తిని విశ్లేషించుచు హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి. ఈ సూక్తి ప్రస్తావించబడిన రీత్య చూసినచో ఇదొక సాధారణ సూక్తిగానే కనిపించును. కాని ఇందులో యుద్దంలో పాల్గొనాలనే ఆకాంక్ష కలిగిన ఉన్నప్పటికి తమ హృదయ ఆకాంక్షను పూర్తి చేసుకోలేని స్థితి కల్గిన ఆ ఏడుగురు నిరుపేద ముస్లిములను గూర్చి ప్రస్తావించడం జరిగింది. వారు ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని మా కోసం కూడ వాహనాలను ఏర్పాటు చేయగలరని విన్నవించుకోగా, అందుకు ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా విచారకరమైన విషయమేమనగా నా వద్ద ఏలాంటి వాహనాలే లేవని సమాధానమిచ్చిరి. ఫలితముగా వారికి చాల దు:ఖము కల్గింది. అలా వారు కన్నీటి పర్వంతం అవుతూ వారు తమ తమ గృహాలకు తిరిగి వెళ్ళిపోయారు. మరల ఇలా పేర్కొనడం జరిగింది. వారు వెళ్ళిపోయినా తరువాత హ॥జ్రత్ ఉస్మాన్ (రజి) మూడు ఒంటెలను ఏర్పాటు చేసెను. మరో నాలుగు ఒంటెలను ఇతర ముసల్మానులు ఏర్పాటు చేసిరి. ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఒంటెను ఇచ్చిరి. హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పేద ముస్లిములను ధనిక ముస్లిములతో పోల్చుతు ధనికులైనను ప్రయాణము చేయుటకు అన్ని సౌకర్యములున్నను కొందరు అసత్య సాకులు అన్వేషించెదరని ఇక్కడ తెల్పడం జరిగింది. (కొందరు ధనికులు యుద్ధములో పాల్గొనకుండా ఉండుటకు సాకులు అన్వేషించే వారు. కాని పేదవారైన ఈ అనుచరుల స్వచ్ఛత ఎలా ఉన్నదో తెల్పుటకు ఇక్కడ ఈ తారతమ్య భావాలను ప్రస్తావించడం జరిగింది). పైఆ ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా యుద్దానికి వెళ్ళకుండా మదీనాలో ఉండిపోయిన వారందరు దాంబికులు కారు. వారిలో స్వచ్ఛమైన ముసల్మానులు కూడ ఉన్నారు. కాని వారు ఎందుకు యుద్దాలలో పాల్గొనేవారు కాదనగా వారికి ప్రయాణించుటకు వాహనాలు ఉండేవి కావు. " (ఉపోద్ఘాతం హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి), తౌబహ్ అధ్యాయము సూక్తి 92)

ఈ సూక్తిని విశ్లేషిస్తూ మరల వారు (రజి) ఇలా తెల్పిరి. హ॥జ్రత్ అబూమూసా ఈ పేదలకు నాయకుడిగా యుండిరి. అప్పుడు మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏమి అడిగిరని వారిని ప్రశ్నించగా " అల్లాహ్ ప్రమాణముగా మేము ఒంటెలను అడగలేదు. మేము అశ్వములను అడగలేదు. మాకు పాదరక్షలు లేవు. ఇంత దూరపు ప్రయాణము పాదరక్షలు లేకుండా చేయలేమని మాత్రమే మేము వేడుకొంటిమి. మాకు చెప్పులు లభించినచో మేము మా సోదరులతో పాటు పరుగెత్తుకుంటూ యుద్ధములో పాల్గొనుటకు అక్కడికి చేర్కోగలము" అని సమాధానమిచ్చిరి. (దాబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 361)

ఇంతటి కడుబీదతనములో కూడ ఇంతటి ఉత్సాహముండెను. హ॥జ్రత్ సాలిమ్ బిన్ ఉమైర్ హ॥జ్రత్ ముఆవియా కాలము వరకు జీవించిరి.(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 387, సాలిమ్ బిన్ ఉమైర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ॥జ్రత్ సురాఖ బిన్ కాబ్. హ॥జ్రత్ సురాఖ బిన్ కఅబ్ బనూ నజ్జార్ తెగకు చెందినవారు. వీరి తల్లి పేరు ఉమైరహ్ బిన్తె నూమాన్. హ॥జ్రత్ సురాఖ (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ॥జ్రత్ సురాఖ బిన్ కఅబ్ హ॥జ్రత్ ముఆవియా కాలంలో మృతి చెందినారు. మరో కథనము ప్రకారం హ॥జ్రత్ సురాఖ యమామ యుద్ధములో పాల్గొని అమరులైనారు అని గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 371, సురాఖ బిన్ కఅబ్‌ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990), (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 412, సురాఖ బిన్ కాఅబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

మరో అనుచరుని పేరు హ॥జ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్. వీరు హ॥జ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ సోదరులు. వీరు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిన మొదటి వలసదారులలో పాల్గొనిరి. హ॥జ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్‌కు బదర్ యుద్ధములో పాల్గొనే అదృష్టం లభించింది. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 399, సాయిబ్ బిన్ మజ్‌వూన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఆం॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బువాత్ యుద్దంనకు వెళ్ళినప్పుడు కొన్ని కథనాల ప్రకారము హ॥జ్రత్ సాఅద్ బిన్ అమఅజ్ (రజి)ను మరి కొన్ని కథనాల ప్రకారం హ॥జ్రత్ సాయిబ్ ఉస్మాన్ (రజి) ను, మరో కథనము ప్రకారము హ॥జ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్ (రజి)ను మదీనాకు అమీర్‌గా నియమించి వెళ్ళినారు.

(సీతర్ హల్బియా సంపుటి 2, పుట 174, బాబ్ జికర్ మఘాజియా ఘాజ్వా బవాత్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హ॥జ్రత్ సాయిబ్ ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి వ్యాపారము చేయు సత్కారము కూడ పొందిరి. సునన్ అబూ దావూద్ లో ఒక కథనము ఈ విధముగా గలదు. హ॥జ్రత్ సాయిబ్ (రజి) ఇలా తెల్పిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోగా కొందరు అనుచరులు హుజూర్ (స) ముందు నా గురించి ప్రస్తావిస్తూ నన్ను పొగడ సాగిరి. అప్పుడు హుజూర్ (స) నాకు వారిని గూర్చి మీ కన్న ఎక్కువగా తెలుసును అని సమాధానమిచ్చిరి. అప్పుడు నేను సదక్త బి అబి వ అన్త వ ఉమ్మి కున్త షరీకి ఫ నెఅమ షరీకు కున్త లా తుదారి

వలా తుమారి అని సాక్ష్యమిచ్చితిని. అనగా నా తల్లి దండ్రులు మీ కోసం అర్పింతును గాకా!, మీరు సత్యమును పలికినారు. మీరు వ్యాపారంలో నాతో పాటు పాల్గొన్నారు. మీరు ఎంతో ఉత్తమ సహచరులు. మీరు వ్యతిరేకించేవారు కాదు, తగువులాడే వారు కాదు. (సునన్ అబి దావూద్ కితాబుల్ అదబ్, బాబ్ ఫి కరాఅతిల్ మరాఅ హదీస్ 4836).

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ సంఘటనను గూర్చి ఇట్లు లిఖించబడినది. " వ్యాపారం కోసం వ్యాపార బృందాలు మక్కా నుండి అనేక ప్రాంతాలకు వెళుతుంటాయి. దక్షణాన యమన్ వైపు ఉత్తరాన సిరియా వైపు క్రమం తప్పకుండా మక్కా వారు వ్యాపారం కోసం వెళ్ళేవారు. ఇవియే గాకుండా బహ్‌రాన్ వైపు కూడ వ్యాపార బృందాలు వెళ్ళుతుండేవి. సాధారణముగా ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రాంతాలన్నింటికి వ్యాపార నిమిత్తం వెళ్ళేవారు. ప్రతిసారి వారు(స) ఎంతో విశ్వసనీయతతో, న్యాసముతో, సంతోషంతో, ఉత్సాహంతో, నేర్పుగా వ్యాపారం చేసేవారు. మక్కాలో కూడ హుజూర్ (స)తో వ్యాపారం చేసిన వారందరు కూడ హుజూర్ (స)ను పొగుడేవారు. ఈ క్రమంలోనే సాయిబ్ అను ఒక అనుచరులు ఉండేవారు. వారు ఇస్లాం స్వీకరించినప్పుడు ఆ॰హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో కొందరు అనుచరులు సాయిబ్ (రజి)ను గూర్చి ప్రశంసించిరి. అప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. మీ అందరి కంటే ఎక్కువ ఇతని గురించి నాకు తెలుసు. అప్పుడు సాయిబ్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! మీతో ఒకసారి వ్యాపారములో నేను కూడ పాలుపంచుకున్నాను. మీరు ఎల్లప్పుడు నిజాయితిగా వ్యవహరించిరి.(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 106, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ తుఫైల్ బిన్ మాలిక్ బిన్ ఖన్సా. హజ్రత్ తుఫైల్ (రజి) ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ ఉబైద్ బిన్ అద్ది శాఖకు చెందినవారు. హజ్రత్ తుఫైల్ (రజి) తల్లి గారి పేరు అస్మా బిన్త్ అల్ఖైయిన్. హజ్రత్ తుఫైల్ బైఅత్ అక్బా, బదర్ ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. వీరి వివాహం ఇరమ్ బిన్త్ ఖుర్త్‌తో జరిగింది. వీరికి అబ్దుల్లాహ్ మరియు రబిఅ అను ఇద్దరు కుమారులు జన్మించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 430-431, తుఫైల్ బిన్ మాలిక్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి, 3, పుట 79, తుఫైల్ బిన్ మాలిక్ బిన్ కన్సా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ తుఫైల్ బిన్ నూమాన్. వీరు అన్సార్‌లోని ఖజ్రజ్ వర్గమునకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు ఖన్సా బిన్త్ రిఆబ్, వీరి తల్లి గారు హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ కు మేనత్త అవుతుంది. హజ్రత్ తుఫైల్ (రజి) రుబైఇ అనే పేరు గల ఒక కుమార్తె గలదు. వీరు బైఅతె అఖ్బ, బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరికి 13 గాయాలైనవి. హజ్రత్ తుఫైల్ బిన్ నుఉమాన్ ఖందక్ యుద్ధములో వీరు అమరులైరి. వహషి బిన్ హర్బ్ వారిని అమరుడిని చేసిరి. తరువాత కాలంలో వహషి ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించెను. వహషి ఇలా అనేవారు. అల్లాహ్ తాలా హజ్రత్ హంజ (రజి)కు మరియు హజ్రత్ తుఫైల్ బిన్ నుఉమాన్‌కు నా హస్తముల ద్వారా కీర్తి ప్రతిష్టలను అందించెను. కాని వారి చేతులలో నన్ను అవమానంనకు గురి చేయలేదు. అనగా అవిశ్వాసునిగా మరణం పొందలేదని అర్థం. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 431, అత్తుఫైల్ బిన్ నుమాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 79-80, తుఫైల్ బిన్ నుఉమాన్ , తుఫైల్ బిన్ మాలిక్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జహాక్ బిన్ హారిస. హజ్రత్ జహాక్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ శాఖకు చెందినవారు. వీరి తండ్రి గారి పేరు హారిస కాగా తల్లి గారిపేరు హిందా బిన్త్ మాలిక్. హజ్రత్ జహాక్ (రజి) 70 మంది అనుచరులతో కలసి బైఅత్ అక్బాలో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. వీరి కుమారుని పేరు యజీద్ కాగా భార్య పేరు ఉమామ బిన్త్ ముహర్రిస్. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 433, జహాక్ బిన్ హారిస ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 46, జహాక్ బిన్ హారిస ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖల్లాద్ బిన్ సువైద్ అన్సారి. హజ్రత్ ఖల్లాద్ (రజి) ఖజ్రజ్‌లోని బనూ హారిస్ శాఖకు చెందిన వారు. వీరి తల్లి గారి పేరు అమ్రా బిన్తే సఅద. వీరి కుమారులలో ఒకరైన సాయిబ్‌కు ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యపు అనుగ్రహము లభించింది. తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ (రజి) సాయిబ్ (రజి)ను యమన్‌కు న్యాసుడిగా నియమించిరి. వీరి రెండవ కుమారుని పేరు హకమ్ బిన్ ఖల్లాద్. ఈ ఇరువురు కుమారులకు లైలా బిన్తే ఉబాద తల్లి. హజ్రత్ ఖల్లాద్ (రజి) బైఅతె అఖ్బలో పాల్గొనిరి. అదే విధముగా వారు (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములో పాల్గొనిరి. బనూ ఖురైజ యుద్ధము సందర్భమున వారిపై ఒక యూదురాలైన స్త్రీ పెద్ద రాయి పడవేసినందున వారి తల పగిలిపోయి వారు అమరులైరి. అప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఖల్లాద్‌కు ఇద్దరి అమరులకు సమానంగా ప్రతిఫలము లభించును. ఆ తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళకు నేరం చేసినందున మరణశిక్ష విధించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 401-402ఖల్లాద్ బిన్ సువైద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ సంఘటణను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. "కొందరు ముసల్మానులు ఆ కోటకు కొద్ది దూరము వెళ్ళి సేద తీర్చుకొనుటకు కూర్చుండిరి. వారిపై బునాన అనే ఒక యూద మహిళ కోట గోడపై నుండి ఒక పెద్ద బండరాయిని వారి మీదికి త్రోసి వారిలో ఉన్నటువంటి ఖల్లాద్ (రజి) అనుచరుడిని హతమార్చినది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 598, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

మరల ఇలా పేర్కొనబడడం జరిగింది. హజ్రత్ ఖల్లాద్ (రజి) తల్లిగారికి హజ్రత్ ఖల్లాద్ (రజి) మరణంను గూర్చి తెలియగానే వెంటనే వారు ముసుగు దరించి వచ్చిరి. వారిని చూసి మీ కుమారుడు ఖల్లాద్ మరణించినప్పటికి మీరు ముసుగు వేసుకొని వచ్చారా అని అక్కడున్న వారు అడుగగా ఖల్లాద్ నా నుండి దూరమైనాడు, కాని నేను ముసుగు లేకుండా వచ్చి నా బిడియంను నా నుండి దూరం చేసుకోలేనని సమాధానమిచ్చిరి. శోకించు ఆచరము అలా ఉండేది, కాని వీరు మాత్రం మత ముసుగును తీసుటకు ఇష్టపడలేదు.

హజ్రత్ ఖల్లాద్ (రజి) వీరమరణంను గూర్చిన వివరణ ఇలా కూడ గలదు. నేను ముందుగా తెల్పినట్లు హజ్రత్ కల్లాద్ (రజి) మరణించిన తరువాత ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి ఇద్దరి అమరులకు సమానంగా ప్రతిఫలము లభించినదని తెల్పిరి. అందుకు కొందరు అనుచరులు ఓ రసూలుల్లాహ్ !ఇలా ఎందుకు లభించును? అని ఆ॰హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడగగా వారిట్లనిరి, ఎందుకనగా వీరిని అహ్లె కితాబ్ (గ్రంధముగల వారు) హత్య చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 402, ఖల్లాద్ బిన్ సువైద్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా అన్సారి. వీరికి అబూ లైలా అను మరోక నామము గలదు. వీరు అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ సాలిమ్ బిన్ ఘనమ్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు జమీలా బిన్త్ ఉబైయి. వీరి తల్లిగారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి బిన్ సులూల్ కు సోదరి. వీరికి ఫున్‌హుం అను ఒక కుమార్తె గలదు. వీరు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ షుజాహ్ బిన్ వహబుల్ అసదితో వీరికి సోదరత్వంను ఏర్పర్చిరి. వీరిని సంపూర్ణులలో పరిగణించేవారు. అరబ్బీ వ్రాయగల, విల్లు విసిరే సామర్థ్యము గల, ఈత ప్రతిభ కలిగిన వ్యక్తిని మూర్ఖత్వ కాలములో, ఇస్లాం ఆరంభ కాలములో సంపూర్ణుడు అని భావించేవారు. ఈ మూడు గుణాలు ఉన్నటువంటి వారిని సంపూర్ణుడని అనేవారు. హజ్రత్ ఔస్ బిన్ ఖౌలాలో ఈ మూడు లక్షణాలు గలవు.





(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 320, ఔస్ బిన్ ఖౌలి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003), (అత్తబు కాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 409, 410, ఔస్ బిన్ ఖౌలి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ నాజిఅ బిన్ అఅజమి (రజి) ఇలా ఉల్లేఖించిరి. హుదేబియా సందర్భములో నీళ్ళ లోటును గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఫిర్యాదు చేయగా హుజూర్ (స) నన్ను పిలిచినారు. ఆపై వారు (స) తమ విల్లు పొదలలో నుండి ఒక విల్లును తీసి నాకు అందించిరి. ఆ తరువాత ఆ బావిలోని నీటిని ఒక బొక్కెన ద్వారా తెప్పించిరి. నేను ఆ నీటిని తీసుకొని వచ్చాను. ఆ నీటితో హుజూర్ (స) వజూ చేసుకొనిరి. పుక్కిలించి ఆ బొక్కెనలోని నీటిని పారబోసిరి. ప్రజలు ఎండలో ఉన్నారు. ముసల్మానుల వద్ద కేవలం ఒకే ఒక నీళ బావి గలదు. ఎందుకనగా అవిశ్వాసులు త్వరగా చేరుకొని బల్దాహ్ అనే ప్రాంతంలో గల నీటి చెలిమలను వారి ఆధినంలోకి తీసుకొనిరి. కావున హుజూర్ (స) ఆ బొక్కెనలో ఉన్నటు వంటి మిగిలిన నీటిని ఎండిపోయిన ఆ బావిలో పోయమని, ఆ నీటిలో బాణమును గ్రుచ్చి ఉంచమని ఆదేశించిరి. కావున నేను అలానే చేశాను. తమ(స)రిని సత్యతతో పంపిన ఆ దైవం సాక్షిగా తెల్పుచున్నాను. నేను చాలా కష్టముగా బయటికి వచ్చాను. అనగా వెంటనే అక్కడ నీటి చెలిమ ప్రవహించడం మొదలు పెట్టింది. ఆ నీరు నన్ను నలువైపుల నుండి చుట్టు ముట్టింది. నీళ్ళు పొయ్యి మీద వండుచున్న పాత్రలలో నుండి వస్తున్నట్లుగా నీళ్ళు పెల్లుబీకుచున్న శబ్ధం వచ్చు చుండెను. చూస్తుండగానే నీళ్ళు పెరిగిపోయాయి. పై అంచుల వరకు చేరుకున్నాయి. అనుచరులు ఆ బావి అంచుల నుండి నీటిని త్రాగేవారు. అలా చివరి అనుచరుడు కూడ తన దాహంను తీర్చుకొనెను. ఆ రోజు దాంబికుల ఒక వర్గము ఆ నీటి వద్ద ఉండెను. వారిలో హజ్రత్ ఔస్ బిన్ ఖౌలి (రజి) మామగారైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కూడ ఉండెను. హజ్రత్ ఔస్ బిన్ ఖౌలి (రజి) ఇట్లనిరి. ఓ అబుల్ హుబాబ్!, మీరు నాశమగుదురు గాకా!, నీ ఈ అద్భుతాన్ని స్వీకరించుము. ఎందుకనగా ఈ అద్భుతము నీ కన్నుల ఎదుట ప్రదర్శించబడినది. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను కూడ స్వీకరించుము. ఇంత చూసిన తరువాత కూడ ఇంకా ఏమైన అనుమానంనకు చోటు ఉన్నదా?. అని అడుగగా, అందుకు అతడు నేను ఇలాంటి ఎన్నో మాయలను చూశాను అని సమాధానమిచ్చెను. అప్పుడు హజ్రత్ ఔస్ బిన్ ఖౌల (రజి) ఇలా అనిరి . నీకు చెడు కలుగును గాకా!.నీ అభిప్రాయము తప్పుగా నిరుపితమగును గాకా! అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబుల్ హుబాబ్! ఈ రోజు నీవు చూసిన అద్భుతమును గతంలో ఎన్నడైనా చూశావా?. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అతని మాటలు చేరినందున వారు (స) ఇలా ప్రశ్నించిరి. అందుకు అతడు నేను గతంలో ఎన్నడు ఇలాంటి అద్భుతమును చూడలేదని సమాధానమిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో అలాంటప్పుడు మరి నీవు ఆ విధముగా ఎందుకు మాట్లాడావు? అని ప్రశ్నించిరి. అనగా నీవు నీ సోదరుని కుమారుడితో అనిన విషయం. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై అస్తఘ్ఫిరుల్లాహ్ పఠించెను. అప్పుడు అబ్దుల్లాహ్ కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్ మీరు మా తండ్రిగారు క్షమించబడుటకు దుఆ చేయండని వేడుకొనిరి. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని కొరకు క్షమించమని అల్లాహ్‌తో దుఆ చేయడం జరిగింది.

(సబీలుల్ హుదా సంపుటి 5, పుట 41, బాబ్ ఫి ఘజ్వాల్ హుదేబియా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (ఇమ్తుఅల్ అస్మాఅ సంపుటి 1, పుట 284, బబ్ మఖాలతుత్ మునఫీకీన్ ఫి దలీలున్నబువ్వత్ ప్రచురణ దలీలున్నభువ్వత్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1999).

హజ్రత్ అలీ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఇలా ఉల్లేఖించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్రా కొరకు మక్కా వెళ్ళుటకు సిద్దమవుచు ఔస్ బిన్ ఖౌలి (రజి) మరియు అబూ రఫిఅ (రజి) మరియు హజ్రత్ అబ్బాస్ (రజి)కు ఒక సందేశమును పంపినారు. వారందరు కలసి హజ్రత్ మయిమూన (రజి) వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిపించమని ఆ సందేశ సారంశం. మార్గ మధ్యలో వారి ఇరువురి ఒంటెలు తప్పిపోయినవి. ఫలితముగా వారు జుఫా నుండి 10 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి బతనే రభీఘ్ వద్ద బస చేసిరి. చివరికి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు వెళ్ళుచూ వారి వద్దకు చేరుకొనిరి. ఆ సందర్భమున వారి రువురికి వారి ఒంటెలు దొరికినవి. అలా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి మక్కాకు చేరుకొనిరి. హుజూర్ (స) హజ్రత్ అబ్బాస్(రజి)కు సందేశం పంపిరి. హజ్రత్ మయిమూన (రజి) తన బాధ్యతను హజ్రత్ అబ్బాస్ (రజి)కు అప్పగించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ (రజి) వద్దకు వెళ్ళిరి. హజ్రత్ అబ్బాస్ (రజి) నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం హజ్రత్ మయిమూన (రజి) జరిపించినారు. (షరహ్ అల్లామా జర్కాని, సంపుటి 4, పుట 423, మైయిమూన ఉమ్ముల్ మోమినీన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996), ( ముఅజముల్ బలదాన్ సంపుటి 3, పుట 12, పదం రబీఘ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత హజ్రత్ ఔస్ బిన్ ఖౌలి (రజి) హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్(రజి) ఇలా విన్నవించుకొనిరి. నేను నీకు అల్లాహ్‌పై ప్రమాణం చేసి విన్నవించుకొంటున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సేవ చేయు అవకాశంను మాకు కూడ కల్పించుము. ఫలితముగా హజ్రత్ అలీ (రజి) వారికి సేవ చేయు అవకాశమును కల్పించిరి.

మరొక కథనము ఈ విధముగా కూడ గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరవాత వారి(స)కి స్నానం చేయించాలని నిశ్చయించుకుంటున్న సమయంలో కొందరు అన్సార్‌లు వచ్చి ఇట్లనిరి. అల్లాహ్! అల్లాహ్! మేము రసూలుల్లాహ్ సల్లల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమ్మమ్మ వంశమునకు చెందినవారము. కావున మాలో కూడ కొందరు హుజూర్ (స) సన్నిదిలో ఉండవలెను. అప్పుడు అన్సార్‌లతో మీలో ఒకరిని ఇందుకు ఎన్నుకొనుమని సూచించగా వారు హజ్రత్ ఔస్ బిన్ ఖౌలి (రజి) ను ఎన్నుకొనిరి. అలా వారు లోనికి వచ్చి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్నానము చేయించుట, సమాధిలో దింపుటలో హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా భాగస్వాములైరి. హజ్రత్ ఔస్ (రజి) దృఢ శరీరం గలవారు కావున, వారు నీళ్ళ కుండ తమ చేతులతో ఎత్తుకొచ్చేవారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 320, ఔస్ బిన్ ఖౌలి (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి. హజ్రత్ అలీ, హజ్రత్ ఫజల్ బిన్ అబ్బాస్, వారి సోదరుడు, ఖసమ్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రత కల్పించిన బానిస షక్రాన్, హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పార్థివ దేహమును సమాధిలో దింపుటకు సమాధిలో దిగిరి. (సునన్ ఇబ్నే మాజా కితాబుల్ జనాయిజ్, బాబ్ జికర్ వఫాతహు వ తద్ఫినుహ్ హదీస్ 1628).

హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా ఇట్లు ఉల్లేఖించిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరు కాగా వారిట్లనిరి. ఓ ఔస్! అల్లాహ్ తఆలా కొరకు నిరాడంబరత, వినమ్రతను అవలంభించిన వ్యక్తి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచి వేయును. అహంకారానికి గురైన వ్యక్తిని అల్లాహ్ తఆలా అవమానపరచును.

(మఅరుఫతు స్సహాబ లి అబి నయిమ్ సంపుటి 1, పుట 279, మిన్ ఇస్మహు ఔస్ హదీస్ 975)

వీరు మదీనాలో హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. అల్లాహ్ తఆలా ఈ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

☆ ☆ ☆

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

# జుమా ప్రసంగము

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరులలో మొదటి వారు హ్రజత్ ఖైస్ బిన్ మిహ్‌సన్ (రజి). మరి కొన్ని కథనాలలో వీరి పేరు ఖైస్ బిన్ హిస్న్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు అన్సార్‌కు చెందిన బనూ జురైక్ తెగకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు అనీస బిన్త్ ఖైస్. మరియు తండ్రిగారి పేరు మిహ్‌సన్ బిన్ ఖాలిద్. వీరు (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. వీరికి ఉమ్మే సఅద్ బిన్త్ ఖైస్ అను ఒక కుమార్తే గలదు. వీరు మృతి చెందిన సమయంలో వీరి సంతానం మదీనాలో ఉండెను.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అస్వస్థతకు గురి కావడం, యూదులు హుజూర్ (స)కు మంత్రాలు చేశారని ప్రజలు విశ్వసించడం వంటి ఘటననకు చెందిన పదాలు కథనానుసారం ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఆ పదాలను ఈ ఆధ్యాయముల విశ్లేషణను పరిచయం చేస్తూ ఇలా లిఖించిరి. “ విశ్లేషకులు హ్రజత్ ఆయిషా (రజి) కథనమునకు అధిక ప్రాధాన్యత నిచ్చారు కావున మేము కూడ ఇక్కడ ఆ కథనపు అనువాదమునే ఇక్కడ చర్చించెదము. “ హ్రజత్ అయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై యూదులు మంత్రాలు చేశారు. దాని ప్రభావం వలన హుజూర్ (స) ఫలాన ఫలాన పనులు చేయకున్నను చేసినాని భావించేవారు.

అసత్య ప్రజలు సత్యతకు పోటిగా ప్రతి కాలంలో ఇలాంటి అసత్య ప్రచారమును ఆయుధముగా ఉపయోగించు కుంటూ వచ్చారు. కాని సర్వశక్తి వంతుడైనా అల్లాహ్ తాలా ఆ అసత్యాల వాస్తవాన్ని తెరిచి బయట పెట్టెను. ఆపై కతబల్లాహు అనా వరసులిహి(ముజాదిలా:23) అని కూడ తెల్పినాడు. అనగా అల్లాహ్ తాలా ఈ విషయాన్ని లిఖించినాడు, ప్రతి ప్రవక్త సమయంలో నేను నా ప్రవక్తయే విజయం సాధించెదము. ఏ షైతాన్ ఎత్తుగడలు మా ముందు నిలువలేవు అని సమాధానమిచ్చెను.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఏదేని విషయం ఇతరుల ఆధారముగా ప్రస్తావించడం లేదా ఇతరుల సంభాషణలను ముందుకు తీసుకవెళ్ళు విధానం అరబ్‌లలో ఉండేది. పవిత్ర ఖుర్‌ఆన్ కూడ కొన్ని చోట్ల ఇలాంటి సంభాషణలను ఎంచుకోవడం జరిగింది. కావున ఒక చోట నరకవాసులన గూర్చి తెలియజేస్తూ అల్లాహ్ తాలా ఇట్లనెను. జుక్ ఇన్నక అంతల్ అజీజుల్ కరీం (అద్దుఖాన్ : 50).అనగా నరకంలో పడవేయు ఓ వ్యక్తి! నీవు దేవుని ఈ శిక్షను అనుభవించుము. నిశ్చయముగా నీవు గౌరవప్రదమైన, సత్ప్రవర్తన గల మానవుడివి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 మార్చి 2019 ( 08 అమాన్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరులలో మొదటి వారు హ్రజత్ ఖైస్ బిన్ మిహ్‌సన్ (రజి). మరి కొన్ని కథనాలలో వీరి పేరు ఖైస్ బిన్ హిస్న్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు అన్సార్‌కు చెందిన బనూ జురైక్ తెగకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు అనీస బిన్త్ ఖైస్. మరియు తండ్రిగారి పేరు మిహ్‌సన్ బిన్ ఖాలిద్. వీరు (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. వీరికి ఉమ్మే సఅద్ బిన్త్ ఖైస్ అను ఒక కుమార్తే గలదు. వీరు మృతి చెందిన సమయంలో వీరి సంతానం మదీనాలో ఉండెను. (ఉసదుల్ ఘాబా సంపుటి 04, పుట 422, ఖైస్ బిన్ మిహ్‌సన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 443, ఖైస్ బిన్ మిహ్‌సన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

రెండవ అనుచరుని పేరు హ్రజత్ జుబైర్ బిన్ ఇయాస్, వారి తండ్రి గారి పేరు ఇయాస్ బిన్ ఖాలిద్. వీరు బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ జురైఖ్ శాఖకు చెందినవారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ముహమ్మద్ వీరి (రజి) పేరు జుబైర్ బిన్ ఇల్యాస్ అని తెల్పిరి. మరొక కథనములో వీరి పేరు జబర్ బిన్ ఇయాస్ అని పేర్కొనడం జరిగింది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 444, జబీర్ బిన్ ఇయాస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నవూజు బిల్లాహ్ ఎవరో ఒక యూదుడు మంత్రాలు చేసినట్లు ఫలితముగా హుజూర్ (స) నవూజ్ బిల్లాహ్ మంత్ర ప్రభావానికి లోనయ్యారని అహదీస్‌లలో ప్రస్తావించ బడెను.ఆ కథనము ఈ విధముగా గలదు. వెంట్రుకలు మరియు దువ్వెనపై మంత్రించి జర్వాన్ అనే బావిలో పడవేసెను. తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని ఆ బావిలో నుండి బయటికి తీసి పాతిపెట్టించిరి. సహి బుఖారి విశ్లేషణ అయినా ఫతహుల్ బారిలో ఈ విధముగా గలదు. హ్రజత్ జుబైర్ బిన్ ఇయాస్ ఆ దువ్వెనను, వెంట్రుకలను జర్వాన్ అనే బావిలో నుండి బయటికి తీసిరి. మరొ కథనము ప్రకారం హ్రజత్ ఖైస్ బిన్ మిహ్‌సన్ వాటిని బయటికి తీసినట్లు గలదు. (ఫతహుల్ బారి, ఇమాం ఇబ్నే హజర్, కితాబు త్తిబ్‌బాబ్ అస్సిహ్‌ర్, హదీస్ 5763, సంపుటి 10, పుట 282, ఖదీమి కుతుబ్ ఖాన కరాచి).

ఇందుకోసమే నేను ఈ ఇరువురు అనుచరులను కలిపి మీ ముందు ప్రస్తావించుచున్నాను. ఈ ఇరువురిలో వాటిని ఎవరు బయటికి తీశారు అన్న అంశం ఇక్కడ మనకు ముఖ్యము కాదు. వాస్తవానికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మంత్రం ప్రభావం చూపిందా? లేదా?, ఈ మంత్రాల వాస్తవమేమిటి?. ఈ మంత్రాల విషయంలో మన జమాఅత్ అభిమతం ఏమిటి? అనే అంశాలు చాలా ముఖ్యమైన అంశాలు. వీటిని గూర్చి మనందరికి తెలియాలి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలాంటి ఆరోపణలు చేసినను, చేస్తున్నను వాటిని సమాధానం ఇచ్చే బాధ్యత మన జమాఅత్‌ది. అందుకే నేను ఈ విషయమును గూర్చి మన జమాఅత్ పుస్తకాలలో ఉన్న వివరణలో నుండి కొంత వివరణను మీకు తెలియపరుస్తాను. ఈ ఇరువురు అనుచరుల ఆధారముగా ఈ అంశానికి చెందిన నిజనిజాలు తెలియును.

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) అల్ ఫలఖ్ అధ్యాయపు విశ్లేషణను పరిచయం చేస్తూ ఈ అంశంను గూర్చి ఈ విధముగా తెల్పిరి. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ అధ్యాయములను గూర్చి వివరిస్తూ ఇలా చెప్పిరి. కొందరు ఫలఖ్ మరియు అన్నాస్ అనే అధ్యాయములు మక్కాలో అవతరించాయి అని భావిస్తుంటారు. మరి కొందరు ఇవి మదీనాలో అవతరించాయని భావిస్తుంటారు. ఎవరైతే ఈ అధ్యాయములు మదీనాలో అవతరించాయని భావిస్తుంటారో వారు అందుకు అధారముగా ఈ విషయాన్ని, అనగా ఒక యూదుడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మంత్రాలు చేసినందున కల్గినటు వంటి అస్వస్థతను దూరం చేయుటకు ఈ రెండు అధ్యాయములు అవతరించాయి. కావున ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రెండు అధ్యాయాలను చదివి తమపై ఊదుకొనిరి అని చెప్పుకొస్తారు. అదే విధముగా

విశ్లేషకులు కూడ ఈ ఘటణ మదీనాలో చోటు చేసుకున్నందున ఈ రెండు అధ్యాయములు మదీనాలోనే అవతరించాయని చేప్పుకొచ్చారు. మొత్తానికి అధికులు ఈ రెండు అధ్యాయములు మదీనాలో అవతరించబడ్డాయనే నిరూపించారు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. ఇది విశ్లేషకుల ఒక అభిప్రాయము మాత్రమే కాని చారిత్రక ఆధారము కాదు. పైగా మన వద్ద కూడ ఈ రెండు అధ్యాయములు మక్కాలో అవతరించాయి అని వాదించుటకు ఎలాంటి ఖచ్చితమైన ఆధారము లేదు. కాని వారు పేర్కొన్న విధానము మాత్రం నిరాధరామైనది. ఎందుకనగా ఒకవేళ ఈ రెండు అధ్యాయములు మక్కాలో అవతరించినను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అస్వస్థత సమయంలో వీటిని పఠించి తమై ఊదుకోవచ్చును. కావున కేవలం ఊదుకోవడంను ఆధారం చేసుకొని ఈ రెండు అధ్యాయములు మదీనాలో అవతరించాయని వాదించడం సరికాదు.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అస్వస్థతకు గురి కావడం, యూదులు హుజూర్ (స)కు మంత్రాలు చేశారని ప్రజలు విశ్వసించడం వంటి ఘటణనకు చెందిన పదాలు కథనానుసారం ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఆ పదాలను ఈ ఆధ్యాయముల విశ్లేషణను పరిచయం చేస్తూ ఇలా లిఖించిరి. “ విశ్లేషకులు హజ్రత్ ఆయిషా (రజి) కథనమునకు అధిక ప్రాధాన్యత నిచ్చారు కావున మేము కూడ ఇక్కడ ఆ కథనపు అనువాదమునే ఇక్కడ చర్చించెదము. “ హజ్రత్ అయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై యూదులు మంత్రాలు చేశారు. దాని ప్రభావం వలన హుజూర్ (స) ఫలాన ఫలాన పనులు చేయకున్నను చేసినాని భావించేవారు. ఒక రోజు రాత్రివేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా దుఆ చేసిరి. ఆ తరువాత మరల దుఆ చేసిరి, ఆ తరువాత మరల దుఆ చేసిరి. ఆ తరువాత ఒకరోజు ఇలా తెల్పిరి. ఓ అయిషా! నేను అల్లాహ్ తాలాను అడిగిన దానిని అల్లాహ్ తాలా నాకు ఇచ్చినాడని తెలిపిరి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెల్పిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! మీరు అల్లాహ్‌తాలాను ఏమి కోరుకున్నారు?, అల్లాహ్ తాలా మీకు ఏమి ఇచ్చినాడు? అని అడిగినాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. నా వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిలో ఒకరు నా తల వద్ద కూర్చొని ఉండగా మరొకరు నా కాళ్ళ వద్ద కూర్చొనెను. ఆ తరువాత నా తల వద్ద కూర్చొని ఉన్న వ్యక్తి నా కాళ్ళ వద్ద కూర్చొని ఉన్న వ్యక్తిని ఉద్దేశించి ఇలా సంభాషించెను. లేదా కాళ్ళ వద్ద కూర్చొని ఉన్న వ్యక్తి తల వద్ద కూర్చొని ఉన్న వ్యక్తితో ఇలా సంభాషించెను. “ఈ వ్యక్తి(ముహమ్మద్ రసూలుల్లాహ్)” సల్లల్లాహు అలైహి వసల్లం “కి ఉన్నటువంటి బాధ ఏమిటి? అని ప్రశ్నించగా, రెండవ వ్యక్తి మంత్రాలు చేయబడెనని సమాధానమిచ్చెను. మరల మొదటి వ్యక్తి ఎవరు మంత్రాలు చేశారు? అని అడుగగా, రెండవ వ్యక్తి లబీద్ బిన్ అల్ అఅసమ్ అని సమాధాన మిచ్చెను. అప్పుడు మొదటి వ్యక్తి ఏ వస్తువుపై మంత్రాలు చేసెను? అని అడుగగా, రెండవ వ్యక్తి దువ్వెన మరియు వెంట్రుకలు అవి కూడ ఖర్జూరపు కొమ్మ మొదలులో దాచి పెట్టబడినవని సమాధానమిచ్చెను. మరల మొదటి వ్యక్తి ఈ వస్తువులు ఎక్కడ ఉన్నాయి? అని ప్రశ్నించగా, రెండవ వ్యక్తి జి అర్వాన్ అనే బావిలో అని సమాధానమిచ్చెను. హజ్రత్ ఆయిషా (రజి) మరల ఇట్లు తెల్పిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలసి ఆ బావి వద్దకు వెళ్ళిరి. అక్కడి నుండి తిరిగి వచ్చిన తరువాత ఇట్లనిరి. ఓ అయిషా(రజి)! దైవ ప్రమాణం! బావిలో ఉన్న నీళ్ళు గోరింటాకు రసంను నీటిలో కలిపితే ఎలా ఉండునో అలాగే ఉన్నాయి. ” హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ విషయమును గూర్చి తెల్పుచు ఇట్లనిరి. “ ఇక్కడ తెలియు విషయమేమనగా యూదులు ఎవరికైన మంత్రాలు చేసినచో వారు గోరింటాకు లేదా దాని పోలికలను పోలినట్టి రంగును నీళ్ళలో కలపి మంత్రాల కారణంగా అవి రంగు మారాయని ప్రజలలో నమ్మకం కల్గించుటకు ప్రయత్నించే ఆచారం బహుశా ఆకాలంలో ఉండవచ్చును.” అమాయక ప్రజలను మోసం చేయుటకు బాహ్యాముగా ఇలాంటి ఏదైన మాయ చేసేవారు. అక్కడి ఖర్జూర పండ్లు కూడ అలాగే ఉండేవి. “ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. దయ్యాల తలలు ఉన్నట్లుగా అనగా పాముల తలలు ఉన్నట్లుగా అక్కడి ఖర్జూర పండ్ల గుచ్ఛలు ఉన్నాయి. మరల హజ్రత్ ఆయిషా (రజి) ఇలా తెల్పిరి. ఆ తరువాత నేను ఓ రసూలుల్లాహ్! మంత్రించిన వస్తువులను మీరెందుకు తగలబెట్టలేదు? అని ప్రశ్నించగా, అల్లాహ్ తాలా నాకు స్వస్థతను చేకూర్చిన తరువాత చెడు ప్రభలునట్టి ఏ పనిని చేయకూడదని నేను భావించానని, అందుకే వాటిని అక్కడే పూడ్చి పెట్టమని ఆదేశించానని ఫలితముగా వారు వాటిని పూడ్చి పెట్టినారని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి.” హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా వ్రాసిరి. “ హజ్రత్ ఆయిషా (రజి) కథనములో పేర్కొనబడిన మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిన ఇరువురు వ్యక్తులు దేవదూతలై యుంటారు. అందుకే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మాత్రమే కనిపించారు. ఒకవేళ వారు మనుషులే అయినచో హజ్రత్ ఆయిషా (రజి)కు కూడ కనిపించేవారు. అంతేగాకా హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖించిన కథనములో ఉన్న వాస్తవమేమనగా యూదులు హుజూర్ (స)పై మంత్రాలు చేయుటకు ప్రయత్నించారనే విషయాన్ని అల్లాహ్ తాలా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు దేవదూతల ద్వారా తెలుపడం జరిగింది. అంతేగాకా ఏ విధముగానైతే మంత్రాలు ప్రభావం చూపుతాయని ప్రజలు భావిస్తారో అలాంటి ఏ ప్రభావం చూపలేదని కూడ తెలుపడం జరిగింది.” మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా వ్రాసిరి. “ ఎప్పుడైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులు మంత్రించిన వస్తువులను బయటికి తీయించి వాటిని పూడ్చి పెట్టించారో అప్పుడే ఆ మంత్రాల శక్తి అంతమయిందని యూదులు భావించుకొనిరి. మరోవైపు అల్లాహ్ తాలా హుజూర్ (స)కు స్వస్థతను కూడ చేకూర్చెను. ఇప్పుడు తెలియజేయు సారంశమేమనగా, నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు మంత్రాలు చేశామని యూదులు నమ్మసాగిరి. అందుకే వారు నబీకరీం సల్లల్లాహు అలైహి వసల్లం అస్వస్థతకు గురి అయ్యారని భావించ సాగిరి. ఈ కథనము ద్వారా యూదులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎంత ద్వేషం ఉన్నదో తెలుస్తుంది. మరోవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సత్య ప్రవక్త అని కూడ నిరూపణ అవుతుంది. ఎందుకనగా యూదులు హుజూర్ (స)కు వ్యతిరేకముగా చేసిన పనులన్నింటిని అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేసెను. కావున ఇలాంటి గోప్యమైన విషయాలు హుజూర్ (స)కు తెలియడం, మరియు యూదులు తమ పన్నాగంలో పరాజయం కావడం హుజూర్ (స) అల్లాహ్ తాలా యొక్క సత్య ప్రవక్త అని ఎవతో స్పష్టముగా అర్థమవుచున్నది. (తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 539-542).

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఏ ఫలితాన్ని బహిర్గతం చేశారో అదే వాస్తవం. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై యూదులు వారి దృష్టిలో మంత్రాలు చేశారు, కాని అది ఎలాంటి ప్రభావంను చూపలేదు. ఇక అస్వస్థత విషయమునకు వచ్చినచో అందుకు గల కారణాలు వేరుగా గలవు. కాని అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు యూదుల ఎత్తుగడలను గూర్చి తెల్పి బాహ్యాముగా కూడ వారి కుయుక్తులను నిర్వీర్యము చేసెను. పైగా యూదులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అస్వస్థతను చూసి తమ మంత్రం ఫలించిందని లోలోన ఆనందిస్తూ, మా మంత్రం పని చేయడం వలనే ఈ అస్వస్థత కల్గిందని వారు చేసే ప్రచార వాస్తవాన్ని కూడ అల్లాహ్ తాలా బహిర్గతం చేసెను.

మరల మన పుస్తకాలలో చూసినచో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఒక వ్యాసము కూడ గలదు. ఆ వ్యాసములో వారు ఎంతో వివరణాత్మకముగా చారిత్రక, విజ్ఞాన పరమైన వాదోపవాదనలు కూడ చేశారు. అవి ఈ సంఘటకు చెందిన మరికొన్ని వాస్తవాలను కూడ బహిర్గతం చేయుచున్నవి. వారిట్లు వ్రాసిరి.

చరిత్రలోనే కాకుండా అహదీస్‌లలో కూడ ప్రస్తావించబడిన విషయమేమనగా, హుదేబియా ఒప్పందం తరువాత నవూజ్ బిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై యూదుల వంశానికి చెందిన లబీద్ బిన్ అల్ అఅసమ్ అను ఒక దాంబికుడు మంత్రాలు చేసెను. ఆ మంత్రాలు కూడ ఒక దువ్వెనలో కొన్ని వెంట్రులకలను ముడివేసి దానిపై ఏదో చదువి దానిని ఒక బావిలో పాతిపెట్టిరి. నవూజ్ బిల్లాహ్ ఈ మంత్రాల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా కాలం వరకు అస్వస్థతోనే బాధ పడినట్లు కూడ చెప్పుకోవడం జరిగింది. ఈ కాలంలో హుజూర్ (స) పదే పదే నిరుస్సహాముగా, ఏదో పోగొట్టుకున్నట్లుగా ఉండేవారు. భయాందోళనల వలన పదే పదే దుఆలు చేసేవారు. ఈ స్థితికి నిదర్శనమేమనగా ఆ కాలంలో హుజూర్ (స) ప్రతి విషయమును మర్చిపోయేవారు. కొన్ని సందర్భాలలో హుజూర్ (స) ఫలాన పని చేశానని భావించుకునే వారు, కాని వాస్తవానికి హుజూర్ (స) ఆ పని చేసి యుండేవారు కాదు. కొన్ని సందర్భాలలో హుజూర్ (స) ఫలాన శ్రీమతి ఇంటికి వెళ్ళినట్లు భావించుకునేవారు కాని వాస్తవానికి హుజూర్ (స) వెళ్ళేవారు కాదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ధర్మశాసనం ప్రకారం ప్రతి రోజు

ఒక్కొక్క శ్రీమతి ఇంటికి వెళ్ళాలని వాటాలు వేసుకున్నారు. కాని ప్రతి రోజు సాయంత్రం మాత్రం తప్పకుండా అందరి శ్రీమతుల వద్దకు వెళ్ళి వారి యోగక్షేమాలు తెలుసుకొని వచ్చేవారు. చివరికి ఆ రోజు ఏ శ్రీమతి వాటా నిర్ణయించబడెనో ఆ శ్రీమతి ఇంటికి చేరుకునేవారు. పైన తెల్పబడిన కథనములో ఈ విషయమును గూర్చియే గలదు. చివరికి అల్లాహ్ తాలా ఒక స్వప్నము ద్వారా హుజూర్ కు ఈ అలజడులకు గల కారణాలను తెలిపెను.

ఈ సారంశమునే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) తమ తఫ్సీర్‌లో వివరించిరి. వారు తెల్పిన ఈ సారంశం బుఖారి హదీస్‌కు చెందినది. మరల వారు (రజి) ఇలా లిఖించిరి. చారిత్రక, అహదీస్‌ల మరియు ఇతర కొన్ని ప్రముఖ పుస్తకాలలో పేర్కొన్న అంశాలకు ఈ కథనము ఒక సారంశము. ఈ కథనానికి వాస్తవాన్ని గ్రహించలేనంతగా కట్టు కథలు అల్లినారు. మరల వారిట్లు వ్రాసిరి. ఒకవేళ ఆ కథనాలన్నింటిని స్వీకరించినచో నవూజ్ బిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర, పరిశుద్ధ వ్యక్తిత్వం ఎంతో బలహీనమైనదిగా, నిరుస్సహామైనదిగా చివరికి ప్రాపంచిక విషయాలలో కూడ వారి దుష్ట శత్రువులు తమ మంత్రాల ద్వారా తమకు అనుగుణమైన విధముగా నడుచుకొనునట్లుగా మార్చుకున్నారని నిరూపితమవుతుంది. అంతేగాకా హుజూర్ (స)ను వారు తమ అపవిత్ర ఆలోచనలకు అనుగుణముగా మార్చుకొని హుజూర్ (స) మనస్సులో మేథస్సులో నవూజు బిల్లాహ్ హుజూర్ (స) ఈ మంత్రాలకు భిన్నముగా తమను రక్షించుటకొనుటకు ఎలాంటి శక్తి లేని వారని కూడ నిరూపితమవుతుంది. కాని ఒకవేళ ఈ కథనాలన్నింటిని ఏదో సరైనది, ఏది సరికానిది అని క్షుణ్ణముగా పరిశీలించినచో, కథనాల పూర్వాపరాలను చూసినచో కేవలం ఇది హుజూర్ (స)కు ఇతర కారణాల కల్గిన అస్వస్థత అని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. ఈ అస్వస్థత కేవలం హుజూర్ (స) చేసిన ఆలోచనల వలన మరియు వయస్సు పై బడినందున కల్గినదేనని అర్థమవుతుంది. ఈ స్థితి నుండి ప్రయోజనం పొందుటకు కొందరు దుష్టులు కావాలనే నవూజు బిల్లాహ్ మేము ముసల్మానుల ప్రవక్తకు మంత్రాలు చేశామని ప్రచారం చేసుకోనిరి. కాని అల్లాహ్ తాలా హుజూర్ (స)కు తొందరగా స్వస్థతను చేకూర్చి శత్రువుల పన్నాగాలను దాంబికుల అసత్య ప్రచారాలను మట్టిలో కలిపెను.

ప్రపంచము మొత్తంలో షైతానీ శక్తులను ఎదుర్కొన్నటు వంటి రారాజు, గొప్ప సందేశహరుడు వీరిని మించి దుష్ట శక్తులను ఎదురించు వారు ఎవ్వరు నేటి జన్మించలేదు, ఇకపై జన్మించరు కూడ. అంత గొప్ప నాయకుడు కేవలం ఒక దుష్ట యూదుడి మంత్రాలకు ప్రభావితులైనారా?. ఇలా ఆలోచించడం మానవ మేథస్సును చెడుగా ఉపయోగించడమే అనిపించును. (ఇలా ఆలోచించలేము) ఇది కేవలం మన వాగ్దానమే కాదు, ఈ సృష్టికి మూలమైనటువంటి ఆ మహా ప్రవక్తయే ఈ విషయాన్ని ఖండించడం జరిగింది.

ఈ విషయము మనకు ఒక హదీస్ ద్వారా తెలియును. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! నాతో పాటు షైతాన్ ఉంటుందా?. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానమిచ్చిరి. ప్రతి మానవునితో పాటు షైతాన్ ఉంటుందా?. అని మరల ప్రశ్నించితిని, అందుకు రసలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవునని సమాధాన మిచ్చిరి. మరల హజ్రత్ ఆయిషా (రజి) ఆశ్చర్యపోతూ ఓ రసూలుల్లాహ్! మీతో కూడ షైతాన్ ఉంటుందా ? అని ప్రశ్నించగా, హుజూర్ (స) అవును అని సమాధానమిస్తూ, కాని అల్లాహ్ తాలా నా షైతాన్‌పై నాకు పూర్తి ఆధిపత్యమును ఇచ్చినాడని ఫలితముగా అది ఇస్లాంను స్వీకరించిందని కూడ సమాధానమిచ్చిరి. (సహి ముస్లిం కితాబ్ సిఫతుల్ ఖియామతి, వల్ జన్నతి, వన్నారు, భాగం తహ్‌రీషు షైతాన్)

ఇంతటి స్పష్టమైన సమాధానం ఉన్నప్పటికి ఒక దాంబిక యూదుల వంశానికి చెందినవాడు, పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం ఆ యూదులు మఘ్‌జూబి అలైహిం అయినప్పటికి తమ షైతాన్ శక్తుల ద్వారా అంతటి వైభవోపేతమైన మానవుడైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మంత్రాలు చేసినాడా? పైగా హుజూర్ (స) ఆ మంత్రాల వలన చాలా కాలం వరకు బాధపడుతూనే ఉన్నారా?. (అలా ఎన్నడు కాదు)

అసత్య ప్రజలు సత్యతకు పోటిగా ప్రతి కాలంలో ఇలాంటి అసత్య ప్రచారమును ఆయుధముగా ఉపయోగించు కుంటూ వచ్చారు. కాని సర్వశక్తి వంతుడైనా అల్లాహ్ తాలా ఆ అసత్యాల వాస్తవాన్ని తెరిచి బయట పెట్టెను. ఆపై కతబల్లాహు అనా వరసులిహి(ముజాదిలా:23) అని కూడ తెల్పినాడు. అనగా అల్లాహ్ తాలా ఈ విషయాన్ని లిఖించినాడు, ప్రతి ప్రవక్త సమయంలో నేను నా ప్రవక్తయే విజయం సాధించెదము. ఏ షైతాన్ ఎత్తుగడలు మా ముందు నిలువలేవు అని సమాధానమిచ్చెను.

మరల వారిట్లు వ్రాసిరి. ఈ సంఘటన యొక్క వాస్తవికత ఏమిటి?. సహి బుఖారి వంటి హదీస్‌లలో కూడ హజ్రత్ ఆయిషా (రజి) నోటి వెంట వెలువడిన పదాలను పొందుపర్చడం జరిగింది. అనే ప్రశ్న ఇక్కడ తలెత్తును. కావున జరిగిన సంఘటణ పూర్వాపరాలను చూసినచో మరియు యూదులు దాంబికుల నడవడికను చూసినచో ఈ సంఘటనను అర్థం చేసుకోవడం కష్టమైన పని ఏమి కాదు. అన్నిటి కన్న ముందుగా తెలుసుకోవలసిన విషయమేమనగా ఆ సంఘటన హుదేబియ ఒప్పందం తరువాత చోటు చేసుకున్నది. త్తబుకాత్ ఇబ్నే సయీద్‌లో ఈ విధముగా పొందుపర్చి గలదు. అందులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వప్నంను ఆధారము చేసుకొని ఉమ్రా చేయుటకు మక్కా బయలు దేరాలని నిర్ణయించుకొనిరి. అలా అక్కడి బయలు దేరినారు కూడ. కాని మార్గ మధ్యలో ఖురైష్‌లు అడ్డుకోవడం వలన బాహ్యాముగా అపజయంతో తిరిగి రావడం జరిగింది. ఈ బాహ్యాఅపజయము ఎంత ఒత్తిడిని పెంచుచుండెననగా, అవిశ్వాసులు , దాంబికులు ఇతర కొందరు వ్యక్తులు హాస్యము చేస్తూండేవారు. కాని కొందరు స్వచ్ఛమైన ముసల్మానులను గూర్చి హదీస్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ (రజి) వంటి ఎంతో గొప్ప అనుచరుడు కూడ ఆ బాధను భరించలేకుండిరి. ఆ బాహ్యా అపజయం వలన వారు కొంత సేపు ప్రకంపణలకు గురి అయ్యారు. బుఖారిలో కూడ ఈ విషయం వ్రాయబడింది. హజ్రత్ ఉమర్ (రజి)ను గూర్చి తెల్పు ఈ హదీస్ కూడ బుఖారిలో గలదు. ఈ పరిస్థితులు బలహీన విశ్వాసం గల ప్రజలపై చాలా ప్రభావం చూపునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ఆందోళన చెంద సాగిరి. హుజూర్ (స) చాలా కాలం వరకు ఈ బాధతోనే యుండిరి. అలాంటప్పుడు ఆ బాధ తప్పకుండా ప్రభావంను చూపును. ఈ ఆందోళన వలన హుజూర్ (స) పదే పదే దుఆలు చేసుకునేవారు. హదీస్ పదాలు ఈ విధముగా గలవు. దాఅ మరియు దాఅ అనే పదాలు ఈ ఘటణను సాక్షులు. హుదేబియా ఒప్పందం వలన ఇస్లాం అభివృద్ధిలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదనే ఆందోళన హుజూర్ (స) మనస్సులో గలదు. వాస్తవానికి ఈ దుఆ కూడ బదర్ సమయంలో అల్లాహ్ తాలా విజయమును ప్రసాధిస్తానని తెల్పినను శత్రువుల బలబాలను చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు చేసిన దుఆను పోలినట్టు ఉంటుంది. అల్లాహుమ్మ ఇన్న తహలిక హాజ ఇల్ ఇసాబత లా తుహ్‌బదూ ఫిల్ అర్జి ని చేసిన దుఆను పోలినట్టు గలదు.

ఈ కారణాల వలన వారి శరీర భాగాలు, వారి జ్ఞాపకశక్తి చాలా ప్రభావితమైనాయి. ఫలితముగా కొంత కాలము వరకు హుజూర్ (స) మర్చిపోవునట్టి జబ్బు చేసినది. ఇదొక మానవ నైజం. దీని నుండి దేవుని ప్రవక్తలు కూడ వేరు కాదు. యూదులు మరియు దాంబికులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అస్వస్థతకు గురి కావడంతో అవయవాలు బలహీన పడడం వలన, జ్ఞాపక శక్తి తగ్గడం వలన హుజూర్ (స)కు మర్చిపోవు జబ్బు చేసెను.

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కావున ఆ దుష్టులు ఈ సందర్భమును చూసి నవూజు బిల్లాహ్ మేము ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మంత్రాలు చేశామని ప్రచారం చేసుకొనిరి. హుజూర్ (స)కు వచ్చినటు వంటి మర్చిపోవు గుణం ఆ మంత్ర ప్రభావమేనని కూడ ప్రచారం చేసుకొనిరి. పైగా వారు తమ పురాతన ఆచారం మేరకు ఒక బావిలో దువ్వెనకు కొన్ని వెంట్రుకలు ముడివేసి పాతిపెట్టినారు.

ఈ మంత్రమును చేసిన ప్రచారంను గూర్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైవసల్లంకు తెలియగానే హుజూర్ (స) దీని వాస్తవమును గూర్చి తెలుసుకొనుటకు దేవుని సన్నిధిలో దుఆ చేయసాగిరి. అంతేగాకా తమ సంరక్షకునితో ఈ మంత్రాలు చేసినానని చెప్పుకునే వ్యక్తిని గూర్చి, ఆయా మాయా జాలంను ఆనవాళ్ళు లేకుండా చేయుటకు అతడు ఎంచుకున్న విధానంను గూర్చి తెలుపమని దుఆలు చేసిరి. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా వారి బాధతప్త దుఆలను ఆలకించెను. ఒక సత్య స్వప్నము ద్వారా హుజూర్ (స)కు పూర్తి అందుకు సంబంధించిన వివరాలన్ని తెలుపెను.

పవిత్ర ఖుర్ఆన్ ప్రాథమిక సిద్ధాంతం ప్రకారం లా యుఫ్లిహు స్సాహిరు హైసు అతా (త్వాహ: 70).(అనగా ప్రవక్తలకు భిన్నముగా ఏ మాంత్రికుడు విజయము సాధించలేడు. అతడు ఏ విధముగా, ఏ కోణము నుండి దాడి చేసినను. )మరల ఖుర్ఆన్ ఖచ్చితమైన తీర్మాణం దృష్ట్యా యఖూలు జ్వాలిమూనా ఇన్ తత్తబిఊన ఇల్ల రజులన్ మస్‌హూర (బనీ ఇస్రాయిల్ : 48)అనగా దౌర్జన్యులు ఇలా అందురు. మీరు కేవలం ఒక మాంత్రికత్వం గల వ్యక్తిని అనుసరిస్తున్నారు. అవిశ్వాసులు కూడ ఈ విధముగానే ఆరోపణలు చేసినట్లు పవిత్ర ఖుర్ఆన్ తెల్పుతుంది. స్వయముగా ఈ హదీస్ పదాలు, ఉల్లేఖించిన విధానంను అరబ్ భాషలో ఉన్న జాతీయ పదాలను చూసినచో బుఖారి కథనము ఖచ్చితముగా పరోక్షముగా ఉల్లేఖించబడిందని చెప్పవచ్చును. ఇక్కడ పరోక్షముగా అనగా ఇక్కడ సంభాషించు వారు బాహ్యముగా స్వయముగా సంభాషించినను, వాస్తవానికి ఆ సంభాషణ ఇతరులు సంభాషించుకునే సంభాషణలని తెలుస్తుంది. ఇతరుల సంభాషణలను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. ఈ కోణంలో చూసినచో ఈ కథనము ఈ విధముగా అర్థమునిచ్చును. హజ్రత్ ఆయిషా (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. ఒకసారి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మంత్రాలు చేశారు. (హుజూర్ (స)పై మంత్రాలు చేశారని శత్రువులు ప్రచారం చేశారు).హజ్రత్ ఆయిషా (రజి) స్వయముగా ఈ విషయాన్ని ప్రకటించలేదు. ఇప్పుడు ఈ కథనము అర్థము ఈ విధముగా మారును. అనగా హుజూర్ (స)కు మంత్రాలు చేశారని శత్రువులు ప్రచారం చేశారు. ఆ రోజులలో హుజూర్ (స) కొన్ని సందర్భాలలో నేను ఫలాన పని చేశానని భావించేవారు, కాని వాస్తవానికి వారు(స) ఆ పని చేసేవారు కాదు. మరోక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ (స) నేను ఫలాన నా శ్రీమతి వద్దకు వెళ్ళి వచ్చాను అని భావించేవారు, కాని వాస్తవానికి హుజూర్ (స) వెళ్ళేవారు కాదు. హజ్రత్ ఆయిషా (రజి) వివరణ ప్రకారం ఆరోజులలోనే హుజూర్ (స) తమ ఇంట్లోనే ఉండగా, తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు. ఫలితముగా హుజూర్ (స) పదే పదే దుఆలు చేసిరి. ఆ దుఆల తరువాత హుజూర్ '(స) నాతో ఇట్లనిరి. ఓ అయిషా (రజి)! నేను అల్లాహ్ తాలాను అడిగిన విషయంను గూర్చి నాకు అల్లాహ్ తాలా సమాధానమిచ్చిన విషయం నీకు తెలుసునా? అని ప్రశ్నించిరి. అప్పుడు నేను ఓ రసూలుల్లాహ్ ! ఆ విషయము ఏమిటి? అని ప్రశ్నించినాను. అందుకు హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. నా వద్దకు (స్వప్నంలో) ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిలో ఒకరు నా తల వద్ద కూర్చొనగా, మరొకరు నా కాళ్ళ వద్ద కూర్చొనెను. ఆ తరువాత వారిలో నుండి ఒకరు మరొకరితో ఇలా ప్రశ్నించెను. ఈ వ్యక్తికి ఏమైంది?.( హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ గారు ఇలా వ్రాసిరి. సంభాషించిన విషయం కూడ ఇతరుల ఆధారముగా ఇక్కడ చెప్పడం జరిగిందని సూచించబడెను. ఆ తరువాత ముందుగా తెల్పినట్లుగా పూర్తిగా సంభాషించడం జరిగింది. ) అప్పుడు రెండవ వ్యక్తి ఇతనిపై ఫలాన యూదుడు మంత్రాలు చేశాడని, దాని ప్రభావం వీరిపై పడిందని ప్రజలు అనుకుంటున్నట్లు సమాధాన మిచ్చెను. మరల హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెల్పిరి. ఆ స్వప్నము తరువాత లేదా ఆ దివ్య దర్శనం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో కొందరిని తీసుకొని ఆ బావి వద్దకు వెళ్ళి, ఆ బావిని పరిశీలనతో చూసిరి. అందులో కొన్ని ఖర్జూరపు చెట్లు మొలకెత్తి యున్నవి. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ ఆయిషా (రజి) వద్దకు వచ్చి ఇలా తెల్పిరి. ఓ ఆయిషా (రజి) ! నేను ఆ బావిను చూసి వచ్చాను. ఆ బావిలోని నీరు గోరింటాకు రంగు వలే పరివర్తనం చెందుతుంది. అందులో మొలకెత్తిన ఖర్జూరపు చెట్లు పిచ్చి చెట్ల వలే కనిపించు చుండెను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెల్పిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకొంటిని. మీరు ఆ దువ్వెనను, వెంట్రుకలను బయటికి తీసి ఎందుకు పారవేయలేదు? మరి కొన్ని కథనాలలో వాటిని ఎందుకు కాల్చి వేయలేదు ? అని ప్రశ్నించగా, హుజూర్ (స) అల్లాహ్ తాలా నాకు స్వస్థతను చేకూర్చిన తరువాత, నన్ను కాపాడిన తరువాత వాటిని బయటికి తీసి ప్రజలలో ఎందుకు చెడును వ్యాపింపజేయాలని ఆలోచించానని, అందుకే వాటిని ఆ బావిలోనే పాతిపెట్టి ఆ బావిని పూడ్చివేశామని సమాధాన మిచ్చిరి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇలా వ్రాసిరి. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఏదేని విషయం ఇతరుల ఆధారముగా ప్రస్తావించడం లేదా ఇతరుల సంభాషణలను ముందుకు తీసుకవెళ్ళు విధానం అరబ్‌లలో ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ కూడ కొన్ని చోట్ల ఇలాంటి సంభాషణలను ఎంచుకోవడం జరిగింది. కావున ఒక చోట నరకవాసులన గూర్చి తెలియజేస్తూ అల్లాహ్ తాలా ఇట్లనెను. జుక్ ఇన్నక అంతల్ అజీజుల్ కరీం (అద్దుఖాన్ : 50).అనగా నరకంలో పడవేయు ఓ వ్యక్తి! నీవు దేవుని ఈ శిక్షను అనుభవించుము. నిశ్చయముగా నీవు గౌరవప్రదమైన, సత్ప్రవర్తన గల మానవుడివి.

అంతమాత్రమున ఇక్కడ అల్లాహ్ తాలా నవూజు బిల్లాహ్ నరకవాసులను గౌరవించడం లేదు. ఇక్కడ కేవలం ఇతరుల ఆధారముగా ప్రస్తావించడం జరిగింది. అనగా ఓ మానవులారా! మిమ్ములను, మీ తోటి వారిని మీరు గౌరవప్రదమైన వారని భావించేవారు కదా! నేడు అల్లాహ్ శిక్షను అనుభవించుము అని అర్థం. ఇక్కడ అదే విధానాన్ని స్వప్నంలో కనిపించిన ఆ ఇద్దరు వ్యక్తులు లేదా దేవదూతలు అనుసరించారు. కావున వారు ఈ వ్యక్తికి మంత్రాలు చేయడం జరిగిందని సంభాషించడంలో వారి ఉద్దేశంలో హుజూర్ (స)కు మంత్రాలు చేయలేదు. ప్రజలు అలా చెప్పుకోవడం జరుగుతుంది కావున వారు అలా సంభాషించారు. అంతేగాకా ఆ స్వప్నం యొక్క ఉద్దేశం కూడ కేవలం ఆ దుష్టులు బావిలో దాచిపెట్టిన వస్తువుల ద్వారా ప్రజలు చేస్తున్న మోసంను అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు తెలియజేయడం మాత్రమే. ఫలితముగా ఆయా వస్తువులను నాశనం చేయవచ్చును. కావున ఆ విధముగానే జరిగింది. అనగా వారు మంత్రించి బావిలో పడవేసిన వస్తువులను బయటికి తీసి మట్టిలో పూడ్చి పెట్టడం జరిగింది. పైగా ప్రజలు ఇలాంటి దుష్ట పనులు చేసి సాధారణ ప్రజలను మోసం చేసెదరనే ఆందోళన కూడ దూరం అయినది. అన్నింటిని మించి లా యుఫ్లిహు స్సాహిరు హైసు అతా అను దేవుని వాగ్దానం ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడింది. అనగా ఒక మాంత్రికుడు దేవుని ప్రవక్తపై ఏ విధముగా దాడి చేసినను అతడు విజయమును పొందలేదు. మొత్తానికి పై హదీస్ ద్వారా ఈ క్రింది విషయాలు మనకు తెలుస్తున్నాయి.

హుదేబియా తరువాత ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరుల తప్పిదాల పట్ల చాలా ఆందోళన చెందేవారు, ఫలితముగా వారు ఎన్నో ధార్మిక

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 11 APR 2019 Issue No. 15

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

పనులను, కుటుంబ విషయాలను మర్చిపోయేవారు.

రెండవ విషయమేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ స్థితిని చూసి దాంబికులు, యూదులు ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులైన పవిత్ర ప్రవక్తను నిందించాలని అవకాశం కోసం ఎదురు చూసేవారు ఈ స్థితిని ఉపయోగించుకొంటూ లోలోన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మంత్రాలు చేశారని ప్రచారం చేసినారు. గతంలో కూడ వీరు బనీ ముస్తళిక్‌తో జరిగిన యుద్ధములో హజ్రత్ ఆయిషా (రజి) తప్పిపోయి వెనుక ఉన్నందున ఉమ్ముల్ మోమినీన్ (రజి)ను కూడ నిందించుటకు వెనుకాడలేదు. అదే విధముగా నేడు కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిందించుటకు ప్రయత్నించిరి.

మూడవ విషయమేమనగా, సాధారణ ప్రజలను మోసం చేసి భయభ్రాంతులకు గురి చేయడం కోసం బాహ్యాముగా కూడ ఆ దుష్టులు అనగా యూదుల వంశానికి చెందిన ఒక దాంబికుడు లబీద్ బిన్ అల్ అఅసమ్ తనకు తోచిన విధముగా ఒక దువ్వెనకు కొన్ని వెంట్రులను ముడివేసి దానిని ఒక పాడు బడిన బావిలో పాతి పెట్టెను. ఆపై లోలోపల మంత్రాల గూర్చి చర్చ లేపిరి. ఆ చర్చ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎంతో బాధించినది .

నాలుగవ విషయమేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో బాధ తప్త హృదయంతో ఓ అల్లాహ్! నీవే ఈ కుట్రలకు కారణమైన విషయాలను గూర్చి తెలుపమని, దాని వాస్తవమును తెరవమని, ఫలితముగా సాధారణ ప్రజలను వీటి నుండి రక్షించవచ్చునని దుఆలు చేసిరి. ఫలితముగా ఆ దుఆ ఆమోదించబడింది.

ఐదవ విషయమేమనగా, అల్లాహ్ తాలా హుజూర్ (స) దుఆలను ఆలకించి లబీద్ బిన్ అఅసమ్ కుట్రలను ఒక్కొక్కటిగా బయట పెట్టెను. ఫలితముగా హుజూర్ (స) తమ అనుచరులలో కొందరిని తమ వెంటతీసుకొని ఆ బావి వద్దకు వెళ్ళి, ఆ దువ్వేనను మట్టిలో పాతి పెట్టించి, చివరికి ఆ బావిని కూడ మూయించిరి. తద్వారా ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండ ఉండవచ్చునని భావించిరి.

కాని ఇక్కడ తలెత్తు చివరి ప్రశ్న ఏమిటనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, అన్నింటిని మించి ఖాతమున్నబియ్యీన్ బిరుదును పొందినవారు. అలాంటప్పుడు మరి వారికి మరిచిపోవు జబ్బు ఎందుకు వచ్చినది?. ఒక విధముగా చూసినచో ఈ జబ్బు ప్రవక్తృత్వ బాధ్యతలలో ఆటంకము ఏర్పర్చును కదా?. అందుకు సమాధానమేమనగా, ప్రతి ప్రవక్తకు రెండు స్థాయిలుండుననే విషయమును అందరు ముందుగా గుర్తుంచుకోవాలి. ఒక విధముగా వారు దేవుని ప్రవక్త, సందేశహరులుగా ఉంటారు. కావున అల్లాహ్ తాలా కూడ వారికి సంభాషణలు, సువార్త వాణులను అందిస్తూ వారిని సత్కరిస్తాడు. అలా వారు ధార్మిక విధానంలో తమ అనుచరులకు గురువుగా నిలబడుతారు. ఆపై వారికి ఆదర్శప్రాయముగా నిలుస్తారు. ఇక రెండవ స్థాయికి వచ్చినచో వారు కూడ మానవులలో ఒక మానవుడిగానే ఉందురు. అంతేగాకా వారికి కూడ ఇతరులకు ఉన్నట్లుగా మానవ రుగ్మతలు ఉండును. ఇతర మానవులకు ఉన్నట్లుగానే వారికి కూడ భౌతిక ఆందోళనలు కూడ ఉండును. అందుకోసమే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి ఇలా తెలిపెను. ఖుల్ ఇన్నమా అనా బషరున్ మిసులుకుం యూహా ఇలైహ (కహ్ఫ్: 111)అనగా ఓ ప్రవక్త! నీవు ప్రజలతో ఇలా తెల్పుము. నేను కూడ మీ వలే ఒక మానవుడిని. మరియు నేను నిశ్చయముగా అల్లాహ్ ప్రవక్తను. దేవుని ప్రాణుల మార్గదర్శనం కోసం దేవుని నుండి సువార్తవాణుల, సంభాషణల పరంపర అనుగ్రహమును పొందియున్నను. ఇది ఆ సూక్తి యొక్క అనువాదం.

ఈ ఆసక్తి కరమైన సూక్తిలో ప్రవక్తల రెండు స్థాయిలను గూర్చి ఎంతో గొప్పగా చెప్పడం జరిగింది. అనగా వారిని ఒక రకముగా ఇతర సాధారణ మానవుల కంటే గొప్పగా గుర్తించడం జరిగింది. మరోవైపు వారిని మానవ సంత్సంబంధాల నుండి వేరు చేయలేదు. కావున ఎవరైతే ప్రవక్తలు మానవ రుగ్మతలకు, అలవాట్లకు అతీతగా ఉంటారని పేర్కొనేవారు అసత్యులు. సాధారణ మానవులు అనారోగ్యమునకు గురి అయినట్లే ప్రవక్తలు కూడ అనారోగ్యమునకు గురి అవుతుంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారు మరల ఇలా వ్రాసిరి. మలేరియా, జ్వరం, టైయిఫాయిడ్, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, భయాందోళనలు, ఆవేదన, అవయవాల బలహీనత, రక్తహీనత, గాయాలు, ఎదురు దెబ్బలు, యుద్ధాలు, మరిచిపోవడం వంటివి ప్రవక్తలకు కూడ వచ్చును. ఒకవేళ ఏదేని ఒక ప్రవక్తకు ఏదేని ఒక ప్రత్యేక జబ్బునుండి రక్షణ కల్పిస్తానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినచో ఆ జబ్బురాదు కాని మిగిలిన మానవ రుగ్మతలు కూడ ప్రవక్తలకు వర్తించును. ఒకవేళ ఎవరికైన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో చేసిన వాగ్దానం సనుక్రిఉక ఫలాతన్‌సా (ఆలా:7) గుర్తుకువచ్చినచో (అనగా మేము నీకు ఎన్నడు మరువలేని జ్ఞానంను అందించెదము) అందుకు సమాధానము ఏమనగా, ఆ వాగ్దానము కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను గూర్చియే గాని, సాధారణ విషయాలను గూర్చి కాదు. అనగా ఓ సందేశహరుడా! మేము సమాజ మార్గదర్శనం కొరకు ఏ బోధనలను నీపై అవతరింప జేయుదుమో వాటిని నీవు మరచి పోలేవు. ప్రళయకాలం వరకు ఆ బోధనలను కాపాడుతుంటాము. అంతేగాని రోజువారికి సంబంధించిన విషయాలకు మాత్రం ఈ వాగ్దానం వర్తించదు. హదీస్‌లలో కూడ ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. అనగా హుజూర్ (స) చాలా సార్లు మానవ రుగ్మతల వలన కొన్ని విషయాలను మరచిపోయేవారు. కొన్ని సార్లు హుజూర్ (స) నమాజ్ చదువించుచూ రకాతుల సంఖ్యను కూడ మరచి పోయేవారు.

ఒక హదీస్‌లో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తమను గూర్చి ఈ విధముగా తెల్పిరి. ఇన్నమా అనా బషరున్ అన్‌సా కమా తన్‌సౌన ఫ ఇజా నసీతూ ఫ జక్కిరుని (అబూదావూద్, కితాబు స్వలాత్, ఇజా సల్ల ఖమ్‌సన్)అనగా నేను కూడ మీ వలే ఒక మానవుడిని. మీరు ఎలా మర్చిపోతుంటారో నేను కూడ అలా మర్చిపోతుంటాను. కావున నేను ఒకవేళ మర్చిపోయినచో మీరు నాకు గుర్తు చేయగలరు.

కావున ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడ్పుడు సాధారణ మానవుల వలే కొన్ని విషయాలు మర్చిపోయేవారు. ఆ క్రమంలోనే హుదేబియా ఒప్పందం తరువాత కూడ హుజూర్ (స) మర్చిపోయేవారు. కావున ఆ మంత్రానికి చెందిన కథనము యొక్క భావం కూడ ఇదే. ఈ భావాన్నే కొందరు ఉలమాలు గతంలో ప్రస్తావించారు.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు అనేక నిదర్శనాలు గలవు. అంతేగాకా వారు ప్రదర్శించిన అద్భుతాలు కూడ వారి సత్యతకు స్పష్టమైన ఆధారాలు. ఏ ప్రాపంచిక విషయాలకు వారు (స) అవతరించబడలేదో ఆయా విషయాలకు ఏం సంబంధం ఉండును. ఆ క్రమంలోనే ఈ జబ్బు ఒకటి. మానవుడు ఇతర జబ్బులకు గురి అవునట్లుగానే మరుపు అనే జబ్బుకు కూడ గురి అగును.

అల్లామా ఇబ్నే ఖస్సార్ ఇలా పేర్కొనిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరిచిపోయే ఈ అలవాటు ఇతర జబ్బులలో ఒక జబ్బుగా భావించబడును. ఎందుకనగా హదీస్ యొక్క చివరి పదాలను చూసినచో అల్లాహ్ తాలా నాకు స్వస్థత చేకూర్చినాడని తెలుపడం జరిగింది.

మనం ఈ కాలపు ఇమాం మహ్దిని విశ్వసించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని, గౌరవాన్ని గుర్తించిన వారము, అర్థం చేసుకున్న వారమయ్యాము. (అల్ హందులిల్లాహ్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz